TIMES OF VARTHA (29-07-24)MM_times of varha main (13-2).qxd 7/29/2024 6:46 AM Page 1


# టైమ్స్ ఆఫ్ వార్త

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : గూడూరు జనార్ధన్ రెడ్డి

తెలంగాణ | సోమవారం, 29 - జూలై - 2024 | సంపుటి : 16 | సంచిక : 06 | పేజీలు 07 | వెల : 6/-


## బోనమెత్తిన భాగ్యనగరం..

**హైదరాబాద్‌లో ఘనంగా ఉత్సవాలు..**

**పాత బస్తీలో అంబరాన్నంటిన వేడుకలు**

**లాల్ దర్వాజ గుడికి పోటెత్తిన భక్తజనం..**

**అమ్మవారి సన్నిధిలో ప్రముఖుల పూజలు**

టైమ్స్ ఆఫ్ వార్త – హైదరాబాద్ :

నెత్తిన బోనమెత్తిన ఆడబిడ్డల భక్తి పారవశ్యం.. అమ్మవారు ఆవహించి సిగమూగిన శివసత్తుల పూనకం.. ఒంటి నిండా పసుపు ధరించి, ముఖానికి మెరిసే రంగులద్ది, చేతిలో కొరడా ఝుళిపిస్తూ పోతరాజుల వీరంగం.. డప్పు చప్పుళ్లు, పోరగాళ్ల చిందుల నడుమ ఆదివారం హైదరాబాద్ వ్యాప్తంగా బోనాల పండుగ జోరుగా సాగింది. ముఖ్యంగా పాత బస్తీ ప్రాంతంలోని అమ్మవారి ఆలయాల్లో వేడుకలు అంబరాన్నంటాయి. ఇక్కడి ప్రముఖ ఆలయమైన లాల్‌దర్వాజ సింహవాహిని మహంకాళి దేవస్థానంలో ఉత్సవాలు వైభవంగా జరిగాయి. తెల్లవారుజాము నుంచే అమ్మవారి ఆలయానికి భక్తులు పోటెత్తారు. మహాకాళికి కొత్త బట్టలు పెట్టి, బోనం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఏటా లాల్‌దర్వాజలో ఉత్సవాలు జరిగే



రోజునే నగరవాసులందరూ బోనాల పండుగను జరుపుకుంటారు. పండుగ సందర్భంగా నగరంలోని వివిధ ఆలయాల్లో కొలువుదీరిన అమ్మవార్లకు కోళ్లు, యాటలతో భక్తులు మొక్కులు చెల్లించారు. మహిళలు అమ్మవార్లకు తొట్టెలు కట్టారు. విద్యుత్ దీపాల వెలుగులు, రంగు రంగుల పూలతో చేసిన అలంకరణలతో ఆలయాలు ప్రత్యేక శోభను సంతరించుకున్నాయి. బోనాల నేపథ్యంలో నగరంలోని వివిధ ఆలయాలకు రాజకీయ ప్రముఖులు తరలివెళ్లారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

మిగతా 7లో..

## ఏటా 6.50లక్షల ఎకరాల కొత్త ఆయకట్టు

టైమ్స్ ఆఫ్ వార్త – హైదరాబాద్ :

రాష్ట్రంలో కృష్ణా గోదావరి నదుల పరిహాకంగా చేపట్టిన ప్రాధాన్య తా ప్రాజెక్టుల పనుల్లో వేగం పెంచాలని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి అధికారుల ను ఆదేశించారు. ఆదివారం జలసౌధలో మంత్రి ఉత్తమ్ ఇరిగేషన్ అడ్వైజర్ ఆదిత్యనాధ్ దాస్, స్పెషల్ సిఎస్ రాహుల్ బొజ్జాతో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు. చీఫ్ ఇంజనీర్లు, ఎస్ఈలు, ఈఈలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పనులు పరిస్థితిని సమీక్షించారు. సుమారు రెండు గంటల పాటు సాగిన ఈ సమావేశంలో అధికారులకు పలు సూచనలు చేశారు. రాగల ఐదేళ్లకాలంలో 30లక్షల ఎకరాల కొత్త ఆయకట్టుకు సాగునీరు ఇవ్వాలని ప్రభుత్వం లక్షంగా పెట్టుకుందని వెల్లడించారు. ఏటా 6.50లక్షల ఎకరాలు సాగునీరు అందించాల్సివుందని తెలిపారు. ఈ లక్ష్యాలు చేరుకోవాలంటే అధికారులు నిరంతరం అప్రమత్తతతో ఉంటూ పనుల్లో వేగం పెం



చాలని ఆదేశించారు. ఈ ఆర్థిక సంవత్సరం ప్రభుత్వం రాష్ట్ర బడ్జెట్‌లో నీటిపారుదల శాఖకు కేవలం పనుల నిమిత్తమే రూ. 10820కోట్లు కేటాయించిందని స్పష్టత నిచ్చారు. వర్షాకాలం కృష్ణా, గోదావరి నదులకు వరదలు వస్తున్నాయని అధికారుల అప్రమత్తంగా ఉండాలని హెచ్చరిచారు.భారీ , మధ్యతరహా ప్రాజెక్టులతోపాటు చిన్ననీటి వనరులు, చెరువులు,కుంటల వద్ద తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. తనతో పాటు నీటిపారుదల శాఖ కార్యదర్శి ప్రతి 15రోజులకు ఒకసారి ప్రాజెక్టుల పనుల పురోగతిపై సమీక్ష చేస్తామన్నారు. ప్రాజెక్టులో ఉన్న పనులు, భూసేకరణ తదతర క్షేత్ర స్థాయిలో ఉన సమస్యలను గుర్తించి పనులు పూర్తి చేయాలన్నారు.

మిగతా 7లో..

## అసెంబ్లీ సాక్షిగా సిఎం అబద్ధాలు




టైమ్స్ ఆఫ్ వార్త – హైదరాబాద్ :

కాంగ్రెస్ ప్రభుత్వం మోసాలు,అబద్దాలతో అధికారంలోకి వచ్చిందని, ఇపుడు అదే అబద్దాలతో పాలన సాగిస్తోందని మాజీ మంత్రి, బిఆర్ఎస్ ఎంఎల్ఎ జి.జగదీశ్‌రెడ్డి విమర్శించారు. రేవంత్ రెడ్డి అనే పేరు అబద్దానికి పర్యాయ పదంగా మారిందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం తమ మెడపైన కత్తి పెట్టి రైతుల మోటార్లకు మీటర్లను పెట్టమన్నా కెసిఆర్ ఒప్పుకోలేదని,కానీ 2017లోనే రైతుల మోటార్లకు మీటర్లు పెట్టడానికి కెసిఆర్ ఒప్పుకున్నట్లు అసెంబ్లీలో రేవంత్ రెడ్డి చెప్పి సభను ప్రజలను తప్పుదోవ పట్టించారని మండిపడ్డారు. సిఎం అసెంబ్లీ సాక్షిగా అబద్ధాలు చెప్పారని మండిపడ్డారు. తెలంగాణ భవన్‌లో ఆదివారం మాజీ మంత్రి మహమూద్ అలీ, బిఆర్ఎస్ నేతలు తక్కెళ్ల పల్లి రవీందర్ రావు, బాల్క సుమన్, కె .వాసుదేవ రెడ్డిలతో కలిసి జగదీష్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. సభలో రేవంత్ రెడ్డి చదివిన పేపర్ అబద్ధం అని పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి చదివింది ఉదయ్ పథకానికి చెందిన పేపర్ అని, దానిలో ఉన్న విషయాన్ని పూర్తిగా చదవకుండా.. కొద్ది భాగాన్ని మాత్రమే సభలో చెప్పారని ఆరోపించారు. మీడియాలో తప్పుడు వార్తలు రాసేలా పతాక శీర్షికల్లో వచ్చేలా సిఎం రేవంత్ కుట్ర పన్నారని విమర్శించారు. అలాగే.. కేంద్ర ప్రభుత్వం తమకు ఎన్ని ఆఫర్లు ఇచ్చినా తాము మీటర్లు పెట్టడానికి ఒప్పుకోలేదని గుర్తు చేశారు. త్వరలోనే కాంగ్రెస్ ప్రభుత్వం విద్యుత్ వినియోగదారులను కసాయి వాళ్లకు అప్పగించడానికి కుట్ర చేస్తున్నారని అన్నారు. విద్యుత్ సంస్థలను ప్రైవేటు వాళ్లకు అప్పగించే విధంగా రేవంత్ రెడ్డి చర్యలు ఉన్నాయని విమర్శించారు. తెలంగాణ ప్రజలు రేవంత్ రెడ్డి కుట్రలను గమనించాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ఈ దుష్ప్రచారాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని జగదీష్ రెడ్డి అన్నారు. రాష్ట్రంలో ఎక్కడైనా రైతుల దగ్గర స్మార్ట్ మీటర్లు ఉన్నాయో రేవంత్ రెడ్డి చెప్పాలని అడిగారు. రేవంత్ రెడ్డి చీప్ ట్రిక్కులు ప్లే చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతుల మోటార్లకు మీటర్లు పెట్టలేదని తెలంగాణకు నిధులు ఇవ్వలేదని నిర్మలా సీతారామన్ చెప్పారని గుర్తు చేశారు.

### నగరంలో ప్రతి ఇంటికి మీటర్లు పెట్టాం

ఉదయ్ అనే పథకం కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిందని, డిస్కంల అప్పులను రాష్ట్ర ప్రభుత్వం భరించే విధంగా కేంద్ర ప్రభుత్వం రూల్ తీసుకువచ్చిందని జగదీశ్‌రెడ్డి తెలిపారు. ఉదయ్ పథకంలో తెలంగాణ ప్రభుత్వం చేరిందని పేర్కొన్నారు. హైదరాబాద్ నగరంలో కరెంటు బిల్లులు కట్టడం లేదని పేపర్లలో తప్పుడు రాతలు రాయించారని, హైదరాబాద్ నగరంలో ప్రతి ఇంటికి మీటర్లు పెట్టామని చెప్పారు. విద్యుత్ బిల్లుల వసూలును ప్రైవేటు కంపెనీలకు అప్పగించేందుకు రేవంత్ రెడ్డి రంగం సిద్ధం చేశారని ఆరోపించారు. రాష్ట్రాన్ని మాఫియా నడుపుతోందా..? అని ప్రశ్నించారు. దొంగలు దొంగలు కలిసి ఊరు పంచుకుంటున్నట్టు ఉందని విమర్శించారు. ఈ స్మార్ట్ మీటర్ల ప్రస్తావన ఇపుడు తీసుకురావడంలో దుర్మార్గం ఉందని వ్యాఖ్యానించారు.

## తెలంగాణ దార్శనికుడు జైపాల్ రెడ్డి

- ఎత్తుగడల్లో వైఫల్యం వల్లే 2014లో అధికారానికి దూరం
- కల్వకుర్తికి 100 పడకల ఆస్పత్రి మంజూరు
- ఆర్‌అండ్‌బీ రోడ్లకు రూ. 180 కోట్లు
- హైదరాబాద్ నుంచి శ్రీశైలానికి నాలుగు లైన్‌ల రోడ్డు : జైపాల్‌రెడ్డి ఐదో వర్ధంతి సభలో సీఎం రేవంత్‌రెడ్డి
- కొట్ర చౌరస్తాలో కాంస్య విగ్రహావిష్కరణ

టైమ్స్ ఆఫ్ వార్త – హైదరాబాద్ :

రాజకీయ ఉద్దండులు, తెలంగాణ దార్శనికులు సూదిని జైపాల్ రెడ్డి ఈ ప్రాంత వాసి కావడం మనందరికీ గర్వకారణమని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. తెలంగాణ బిల్లు వస్తుందో రాదో అన్న సందేహంలో యువత ఆత్మ బలిదానాలు చేసుకుంటుంటే పార్లమెంటులో బిల్లును ఆమోదింపజేసిన ఘనత జైపాల్ రెడ్డికి దక్కుతుందన్నారు. ఆదివారం నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి మండల కేంద్రంలోని కొట్ర చౌరస్తాలో జైపాల్ రెడ్డి కాంస్య విగ్రహాన్ని సీఎం ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో సీఎం మాట్లాడుతూ.. ఈ ప్రాంతంలో సర్పంచులు మొదలుకొని ఎమ్మెల్యేల దాకా జైపాల్ రెడ్డి శిష్యులమేనని ఇప్పటికీ చెప్పుకుంటున్నారంటే అది ఆయన రాజకీయ విలువలకు నిదర్శనమని తెలిపారు. ఒక రాజకీయ నాయకుడిగానే గాక ఒక సిద్ధాంతకర్తగా, లోతైన విశ్లేషకునిగా.. అంతర్జాతీయ స్థాయిలో మెప్పు పొందిన వ్యక్తి అని గుర్తు చేశారు. చివరి శ్వాస వరకూ ఎక్కడా రాజీ పడకుండా ప్రజాస్వామ్య, లౌకిక రాజకీయాలకు ఊతం ఇచ్చేవారన్నారు. ఈ ప్రాంతంలోని మిడ్జిల్ నుంచి జడ్పీటీసీగా రాజకీయ జీవితాన్ని ప్రారంభించిన తాను ఎమ్మెల్సీగా, ఎమ్మెల్యేగా, ఎంపీగా, పీసీసీ అధ్యక్షునిగా చివరికి రాష్ట్ర ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టానంటే జైపాల్ రెడ్డే తనకు మార్గదర్శకులని తెలిపారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ ఈ రాష్ట్రంలో సీఎం అభ్యర్థిని ప్రకటించకపోవడం వల్లనే ప్రజలు కాంగ్రెస్‌ను అధికారానికి దూరంగా పెట్టారని తెలిపారు. తల్లిని చంపి బిడ్డను బతికించుకున్నారన్న మోడీ మాటలు తెలంగాణ రాష్ట్రం పట్ల ఆయనకున్న కపట ప్రేమను తెలియజేస్తున్నాయన్నారు. కల్వకుర్తిలో 100 పడకల ఆస్పత్రిని ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. తండాల్లో బీటీ రోడ్లతో పాటు ఆర్‌అండ్‌బీ రోడ్లు, గెస్ట్ హౌస్ నిర్మాణానికి రూ.180 కోట్లు విడుదల చేస్తున్నట్టు చెప్పారు. ఆమనగల్ మండల




కేంద్రంలోని డిగ్రీ, జూనియర్ కళాశాలలకు మౌలిక వసతులతో పాటు పక్కాభవనాలు నిర్మించి ఇస్తామన్నారు. మాడుగుల మండలానికి అండర్ గ్రౌండ్ డ్రయినేజీ కోసం రూ.10 కోట్లు ఇస్తామన్నారు. తాండ్ర, వెల్దండ పాఠశాలల అభివృద్ధికి తలా రూ.5కోట్లు ఇస్తున్నట్టు తెలిపారు. ఎన్నో ఏండ్ల నుంచి నిరుద్యోగులు ఎదురుచూస్తున్న స్కిల్ యూనివర్సిటీకి రూ. 100 కోట్లతో కడ్తాల మండలం ముచ్చర్లలో మూడు రోజుల్లో భూమి పూజ చేయబోతున్నట్టు ప్రకటించారు. ఇప్పటికే రుణమాఫీలో భాగంగా లక్ష రుణం మాఫీ చేశామని, ఈ నెల చివరి కల్లా రెండో విడత పూర్తి చేస్తామని, ఆగస్టు 15 నాటికి రూ.2 లక్షలు మాఫీ చేసి తీరుతామని అన్నారు. ఇందిరమ్మ ఇండ్లు, రూ. 500కే సిలిండర్, ఉచిత విద్యుత్ వంటి పథకాలు ఇప్పటికే అమలు చేస్తున్నట్టు చెప్పారు. మాజీ సీఎం కేసీఆర్ అసెంబ్లీకి రాడని కొడుకు ప్రకటిస్తే.. కేసీఆర్ మాత్రం అర్ధగంట ముందే అసెంబ్లీకి రావడం శోచనీయమన్నారు. కేసీఆర్ ఎంత మొత్తుకున్నా ప్రయోజనం లేదన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను ఓడగొడితే పార్లమెంట్ ఎన్నికల్లో గుండు సున్నా ఇచ్చారని, స్థానిక ఎన్నికల్లో ఘోర పరాజయం తప్పదని చెప్పారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ విజయఢంకా మోగిస్తుందని దీమా వ్యక్తం చేశారు. కార్యకర్తలను అభివృద్ధిలో భాగస్వాములను చేస్తామని హామీ ఇచ్చారు. సర్పంచ్ మొదలుకొని జడ్పీ చైర్మెన్ దాకా ప్రతి ఒక్కరినీ గెలిపించే బాధ్యత పార్టీ తీసుకుంటుందని హామీ ఇచ్చారు. జిల్లా ఇన్‌చార్జి మంత్రి దామోదర రాజనర్సింహ మాట్లాడుతూ.. పారదర్శక రాజకీయాలు చేయడంలో ఈ ప్రాంత నాయకులకు సాటిలేరన్నారు. యాదృచ్ఛికమో లేక అదృష్టమో కానీ ఉత్తమ పార్లమెంటేరియన్ జైపాల్‌రెడ్డి విగ్రహావిష్కరణ చేయడం అదృష్టంగా భావిస్తానని అన్నారు. తత్వవేత్తగా, రాజకీయనేతగా జైపాల్ రెడ్డికి ఎవరూ సాటి లేరని కొనియాడారు. సభలో మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎంపీ మల్లు రవి, ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి, సీడబ్ల్యూసీ సభ్యులు వంశీచంద్ రెడ్డి, ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి, ఎమ్మెల్యే నారాయణరెడ్డి, చిక్కుడు వంశీకృష్ణ, రాజేష్ రెడ్డి, అనిరుధ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## కొడంగల్‌లో ఎంఐఎం పోటీ చేస్తే చిత్తు చిత్తుగా ఓడిస్తాం: బండి సంజయ్

టైమ్స్ ఆఫ్ వార్త – హైదరాబాద్ :

కొడంగల్ నియోజకవర్గంలో ఎంఐఎం పోటీ చేస్తే చిత్తు చిత్తుగా ఓడిస్తామని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. మజ్లిస్ పార్టీ గోడ మీద పిల్లి వంటిదని వ్యాఖ్యానిస్తూ తబ్లిగీ జామాతేకు రూ.2.4 కోట్ల నిధులివ్వడం సిగ్గు చేటని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎంఐఎంకు డిప్యూటీ సిఎం పదవి ఆఫర్ చేయడం వెనుక ఆ రెండు పార్టీల కలయిక అర్ధమవుతోందని అన్నారు. పాతబస్తీలో 24 దేవాలయాలకు రూ.5 లక్షల బిచ్చమేస్తరా? భాగ్యలక్ష్మీ ఆలయాన్ని గోల్డెన్ టెంపుల్ గా మార్చి తీరుతామని అన్నారు. ఆదివారం చార్మినార్ వద్ద భాగ్యలక్ష్మి ఆలయంలో బోనాలు సమర్పించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ అక్బరుద్దీన్ ఒవైసీకి డిప్యూటీ సీఎం పదవి ఆఫర్ చేయడమంటే రెండు పార్టీల అవకాశవాదానికి పరాకాష్ట అని రెచ్చిపోయారు. కొడంగల్ నియోజకవర్గం కాంగ్రెస్, మజ్లిస్ పార్టీల జాగీరా?, దమ్ముంటే కొడంగల్ పోటీ చేయాలిలని, అక్బరుద్దీన్‌కు డిపాజిట్ రాకుండా చేస్తామని హెచ్చరించారు. మజ్లిస్‌ను నామరూపాల్లేకుండా చేస్తామంటూ తీవ్రంగా స్పందించారు.





## సర్పంచుల పెండింగ్ బిల్లులు చెల్లించిన తర్వాతనే ఎన్నికలు నిర్వహించాలి

### మండల సర్పంచ్ల ఫోరం మాజీ ఉపాధ్యక్షులు లాకావత్ యాకు నాయక్



టైమ్స్ అఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి

తుంగతుర్తి మండల కేంద్రంలో గత ప్రభుత్వ హాయంలో గ్రామ పంచాయతీల్లో పెండింగ్ లో ఉన్న బిల్లులను చెల్లించిన తర్వాతనే గ్రామపంచాయతీ ఎన్నికలు ప్రభుత్వ నిర్వహించాలని మండల సర్పంచుల ఫోరం మాజీ ఉపాధ్యక్షులు లాకావత్ యాకు నాయక్ డిమాండ్ చేశారు. ఆదివారం మండల కేంద్రంలో వారు మాట్లాడుతూ దేశానికి గ్రామాలు పట్టుకొమ్మల లాంటివని ప్రభుత్వాలు చెబుతుంటాయి కానీ వాటి వ్యవస్థను పట్టించుకోవడంలో విఫలమయ్యాయన్నారు. అలాంటి గ్రామ పంచాయతీలకు గత సంవత్సరం నుండి ఒక్కొక్క గ్రామ పంచాయతీకి పల్లెప్రకృతి వనాలు,క్రీడా ప్రాంగణం, స్మశానవాటికలు, డంపింగ్ యార్డు,వీధి దీపాల నిర్వహణ,ట్రాక్టర్ నిర్వహణ,సీసీ రోడ్డు, డ్రైనేజీ, మిషన్ భగీరథ, స్మశానవాటికలో బోర్ మోటార్, పారిశుద్ధ్య పైపుల లీకేజీ మరమ్మతుల పనుల యం.బి రికార్డు చేసుకొని ఉన్నప్పటికీ పనులపై పెండింగ్ లో బిల్లులు అందక ఇబ్బందులు పడుతున్నామని వాపోయారు. గత సర్పంచులకు పెండింగ్ లో ఉన్న బిల్లులను చెల్లించిన తర్వాతనే ప్రభుత్వం సర్పంచి ఎన్నికలు నిర్వహించాలని లేనిచో ఆగస్టు 2న సెక్రటేరియట్ ముందు గాంధేయ మార్గంలో నిరసన చేపడుతామని అన్నారు. గ్రామాలు పటిష్టంగా ఉన్నప్పుడే రాష్ట్రాలు, దేశాలు అభివృద్ధిపథంలో నడుస్తాయన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేసిన ఎమ్మెల్యే మందుల సామెల్



టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి

ఈరోజు సూర్యాపేట జిల్లా నాగారం మండలం మామిడిపల్లి గ్రామనికి చెందిన బైరబోయిన వెంకటయ్య గారి కి 15000 రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేసిన తుంగతుర్తి శాసనసభ్యులు గౌరవ శ్రీ మందుల సామేలు

## రెండో విడత రైతు రుణమాఫీకి రంగం సిద్ధం

### జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్



టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి

రెండో విడత రుణమాఫీ సూర్యాపేట జిల్లాలోని సుమారు 70,000 రైతులకు లక్ష నుంచి లక్ష 50 వేల వరకు ఉన్న పంట రుణం మాఫీ చేయబడుతుంద ని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తెలిపారు. 30వ తారీకు రోజున గౌరవ ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి గారు అసెంబ్లీ కార్యాలయంలో రెండో విడత రుణమాఫీ కార్యక్రమం అధికారికంగా ప్రారంభించి అదే రోజున అర్హులైన రైతుల అకౌంట్లో డబ్బులు జమ చేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమం సూర్యాపేట జిల్లాలో కలెక్టరేట్ కార్యాలయంలో ఉదయం 11 గంటలకు లబ్ధి పొందిన రైతులతో పండగ వాతావరణం లో నిర్వహించబడుతుంది కావున ప్రజాప్రతి నిధులు , లబ్ధి పొందిన రైతులు, అధికారులు, మీడియా ప్రతినిధులు హాజరు కాగలరని కలెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు.

## లింగన్న వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించాలి

### - సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యవర్గ సభ్యులు ఉమర్



టైమ్స్ ఆఫ్ వార్త - చంద్రుగొండ

సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు పూనం లింగన్న 5వ వర్ధంతి వేడుకలు గ్రామ గ్రామాన ఘనంగా నిర్వహించాలని జిల్లా కార్యవర్గ సభ్యులు ఎస్కే ఉమర్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఆదివారం చంద్రుగొండ మండల కేంద్రంలో వరికూటి వెంకట్రావు అధ్యక్షు తన ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... భూమికోసం భుక్తి కోసం ఈ దేశ విముక్తి కోసం ప్రజల పక్షాన పోడు భూముల హక్కుల కోసం ఆదివాసీల హక్కుల కోసం గిరిజన పేదల కోసం నిరంతరం అడవిలో ఉండి కేంద్ర రాష్ట్ర ప్రజా వ్యతిరేక విధానాల వ్యతిరేకిస్తూ రాష్ట్రవ్యాప్తంగా లింగన్న ఎనలేని పోరాటాలు చేశారన్నారు. గుండాల మండలం రోల్లగడ్డ దగ్గర పందిగుట్టపై సేద తీరుతున్న సమయంలో లింగన్న దళం పై పోలీసులు విచక్షణ రహితంగా కాల్పులు జరపడం తో లింగన్న మృతి చెందడం జరిగిందన్నారు. ఆయన ఆశయాలను ముందుకు తీసేందుకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలన్నారు. అలాగే ఆయన వర్ధంతి వేడుకలను గ్రామ గ్రామాన ఘనంగా నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో పగడాల కోటేశ్వరరావు, ఎం రంగారెడ్డి, తోలెం వెంకటేశ్వర్లు, బాలు, ఎస్కే జరీనా బేగం, తదితరులు పాల్గొన్నారు.

# అమరవీరుల స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలు

### సిపిఎం మండల కార్యదర్శి గోపాలరావు.



టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

అమరవీరుల స్ఫూర్తితో ప్రజా ఉద్యమాల నిర్మిస్తామని సిపిఎం మండల కార్యదర్శి మడిపల్లి గోపాల్ రావు అన్నారు. మండల పరిధిలోని పందిళ్ళపల్లి గ్రామానికి చెందిన సిపిఎం నాయకులు, ప్రముఖ లాయరు, అమరజీవి అలవాల శ్రీనివాసరావు 11వ వర్ధంతి వేడుకలను సిపిఎం పందిళ్ళపల్లి గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా అలవాల శ్రీనివాసరావు స్థూపానికి మడిపల్లి గోపాలరావు సిపిఎం సీనియర్ నాయకులు వత్సవాయి జానకి రాములు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అలవాల శ్రీనివాసరావుని ఆనాడు కొంతమంది అతి కిరాతకంగా హత్య చేశారన్నారు. అయినా గ్రామంలో సిపిఎం ఎదుగుదలను ఆపలేక పోయారన్నారు. అలవాల శ్రీనివాస్ రావు వర్ధంతి వేడుకలను క్రమం తప్పకుండా సిపిఎం నిర్వహిస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ కార్పోరేట్ బడ్జెట్ అన్నారు. పేద ప్రజలకు, కార్మిక వర్గానికి కేంద్ర బడ్జెట్ తీవ్ర నిరాశను మిగిల్చిందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరించే ప్రజా వ్యతిరేక విధానాలలో శ్రీనివాసరావు కీలకపాత్ర నిర్వహించారన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన బడ్జెట్ వలన పేద ప్రజలకు ఒరిగిందేమీ లేదన్నారు. ఇటీవల జరిగిన పార్లమెంటు ఎన్నికలలో బిజెపి మతోన్మాదాన్ని రెచ్చగొట్టి అధికారంలోకి రావాలని విశ్వ ప్రయత్నాలు చేసిందని, కానీ దేశ ప్రజలు ఆ ప్రయత్నాలను తిప్పి కొట్టారన్నారు. ఇతర పార్టీలపై బిజెపి పరిపాలన చేయవలసిన పరిస్థితి ఏర్పడిందన్నారు. కేంద్ర బడ్జెట్ లో తెలంగాణ రాష్ట్రానికి తీవ్ర అన్యాయమే జరిగిందన్నారు. అధికారంలో ఉన్న బిజెపి అనుసరిస్తున్న తెలంగాణ వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమాల నిర్వహించాలన్నారు. బిజెపిని తెలంగాణలో అధికారంలోకి రాకుండా అడ్డుకోవడమే సిపిఎం లక్ష్యమన్నారు. రాష్ట్రంలో లౌకిక శక్తులతో కలిసి సిపిఎం బిజెపి మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా పోరాటాలు నిర్వహిస్తుందన్నారు. రాష్ట్రంలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తే సహించేది లేదని స్పష్టం చేశారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ అని వర్గాలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం గ్రామ శాఖ కార్యదర్శి లింగం కోటేశ్వరరావు, నాయకులు కొల్లి నారాయణ, లింగం ప్రభాకర్, మంగు ప్రసాద్, రామయ్య తదితరులు పాల్గొన్నారు.

## పాడిపంటలు సమృద్ధిగా పండాలని చేసుకునే పండుగ తీజ్ ఉత్సవాల్లో పాల్గొన్న ఎస్సై జి.స్వప్న



టైమ్స్ ఆఫ్ వార్త - చంద్రుగొండ

మండల పరిధిలోని వెంకటయ్య తాండ గ్రామంలో లంబాడీల సాంప్రదాయ ఉత్సవం తీజ్ వేడుకలు గ్రామస్తులు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చంద్రుగొండ ఎస్సై జి స్వప్న పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... పాడి పంటలు సమృద్ధిగా ఉండాలని ఆకాంక్షించారు. అలాగే గిరిజన యువతులు జరుపుకునే తీజ్ సాంప్రదాయాలను భవిష్యత్ తరాలకు మంచి స్ఫూర్తిదాయకం కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చంద్రుగొండ మాజీ సర్పంచ్ ఇస్లావత్ రుక్మిణి, గ్రామస్తులు వీరన్న, తదితరులు పాల్గొన్నారు.

## మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సన్మానం



టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని

మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలోఎంపీపీ, జడ్పీటిసి, ఎంపిటిసి లకుసన్మానం నిర్వహించారు. కార్యక్రమంలోచింతకాని మండల ఎండిఓ ఆర్. రామయ్య, చింతకాని తహసీల్దార్ కె.అనంతరాజు, ఈ ఓ ఆర్ డి మల్లెల వరప్రసాద్,జడ్పీటిసి పరచగాని కిషోర్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంబటి వెంకటేశ్వరావు, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బందెల నాగార్జున,మండల కిసాన్ సెల్ అధ్యక్షులు కొప్పుల గోవిందరావు, ఎంపీటీసీలు బొర్రా ప్రసాద్, ఓర్స్ వీరభద్రం,మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అమ్మవార్లకు వైభవోపేతంగా బోనాల సమర్పణ





టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

జిల్లాలోని మందమర్రి మండలం బొక్కలగుట్ట గాంధారి మైసమ్మ అమ్మవారికి, మందమర్రి పట్టణంలోని బురదగూడెం దొరగారి మామిడి తోటలోని త్రిశక్తి అష్టలక్ష్మి మహంకాళి అమ్మవార్లకు ఆషాడ మాసం బోనాల మహోత్సవ కార్యక్రమం ఆదివారం ఘనంగా నిర్వహించారు. బోనాల మహోత్సవంలో చెన్నూరు ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి, మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలు, జిల్లా మాజీ జడ్పీ చైర్ పర్సన్ నల్లాల భాగ్యలక్ష్మి లు హాజరై, అమ్మవార్లను దర్శించుకొని, స్వయంగా బోనాలు ఎత్తుకొని, అమ్మవార్లకు బోనాలు సమర్పించి, ప్రత్యేక పూజలు నిర్వహించి, మొక్కులు చెల్లించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ, ఎమ్మెల్యేగా గెలుపొందిన అనంతరం గాంధారి మైసమ్మ తల్లికి, త్రిశక్తి అష్టలక్ష్మి మహంకాళి అమ్మవార్లకు బోనం సమర్పించుకోవడం సంతోషంగా ఉందని తెలిపారు. రాష్ట్రంలో వర్షాలు మంచిగా కురిసి, రైతులకు మంచి పంటలు పండాలని అమ్మవార్లను వేడుకున్నారు. అమ్మవారి ఆశీస్సులతో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం తప్పక అమలు చేస్తుందని తెలిపారు. రాష్ట్రంలోని పేదల ప్రజలకు ఇందిరమ్మ ఇండ్లు అందించేందుకు ప్రణాళికలు చేస్తుందన్నారు. మందమర్రి పట్టణంలో త్రిశక్తి అష్టలక్ష్మి మహంకాళి ఆలయ కమిటీ ఆధ్వర్యం లో పట్టణంలోని యాపల్ ప్రాంతంలోని శ్రీ నిలయం నుండి ఆలయం వరకు బోనాలతో, పోతురాజు వేషధారణలతో, డప్పు చప్పులతో శోభయాత్ర నిర్వహించారు. శోభయాత్రలో చిన్నారులు ధరించిన అమ్మవార్ల,ఇతర వేషధారణలు,బోనాల నృత్యాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా పట్టణంలోని త్రిశక్తి అష్టలక్ష్మి మహంకాళి ఆలయ ప్రాంగణంలో ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామిని శాలువతో ఘనంగా సన్మానించి, ఆశీర్వచనం అందించారు. మండలంలో బోనాల మహోత్సవం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ యంత్రాంగం గట్టి బందోబస్తు నిర్వహించింది. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు,ఆలయ అర్చకులు, భక్తులు, మహిళలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఏం . తుర్కపల్లి గ్రామంలో దివిస్ కంపెనీ సౌజన్యంతో నూతన వాటర్ ఫిల్టర్ను ప్రారంభించిన ఎమ్మెల్యే కుంభం

టైమ్స్ ఆఫ్ వార్త - వలిగొండ



యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పరిధిలోని ఎం.తుర్కపల్లి గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన వాటర్ ఫిల్టర్ను దీవీస్ కంపెనీ సౌజన్యంతో గ్రామ ప్రజలకు మంచినీరు అందుబాటులో ఉండే విధంగా ఏర్పాటు చేసినారు. ఈ కార్యక్రమానికి భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి హాజరై ప్రారంభోత్సవం నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి కనుకల కిష్టయ్య ఏం తుర్కపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు మాజీ ఎంపీటీసీ పల్సనతీష్ గౌడ్. మాజీ గ్రామ సర్పంచ్ యుగంధర్ రెడ్డి మండల నాయకులు ఎలిమినేటి సత్యనారాయణ కాంగ్రెస్ గ్రామ శాఖ కమిటీ సభ్యుల సమక్షంలో అధిక సంఖ్యలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు గ్రామ ప్రజలకు మంచినీటి కోసం ఫిల్టర్ ఏర్పాటు చేసిన దివిస్ కంపెనీ యాజమాన్యానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపినారు ఈ కార్యక్రమంలో మండల మరియు జిల్లా నాయకులు మాజీ ఎంపీపీ నూతి రమేష్ మాజీ జెడ్పిటిసి వాకిటి పద్మ అనంతరెడ్డి గుర్రం లక్ష్మారెడ్డి బద్దం సంజీవరెడ్డి పులిపాలుపుల రాములు గౌడ్ గరిసె రవి మాజీ ఎంపీటీసీ బెలిదే నాగేశ్వర్ సేటు చెరుకు శివయ్య గౌడ్. పబ్బు ఉపేందర్ బోస్

# సింగరేణి పరిరక్షణ బస్సు యాత్రను విజయవంతం చేయండి

**ఎస్సీఈయూ ఏరియా అధ్యక్ష, కార్యదర్శులు**
**సాంబారు వెంకటస్వామి, అల్లి రాజేందర్**

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-





సింగరేణి పరిధిలోని బొగ్గు క్షేత్రాలను వేలం వేయడాన్ని నిరసిస్తూ సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో జులై 29 నుండి చేపట్టనున్న సింగరేణి పరిరక్షణ బస్సు యాత్రను విజయవంతం చేయాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయీస్ యూనియన (సిఐటియు)ఏరియా అధ్యక్షుడు సాంబారు వెంకటస్వామి, కార్యదర్శి అల్లి రాజేందర్ లు ఆదివారం ప్రకటనలో కోరారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ, జులై 29 నుండి సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో సింగరేణి పరిరక్షణ పేరుతో చేపట్టనున్న బస్సుయాత్ర బెల్లంపల్లిలో ప్రారంభం అవుతుందని, ఈ యాత్ర సింగరేణి వ్యాప్తంగా అన్ని ఏరియాలలో తిరుగుతూ, కొత్తగూడెంలో ముగుస్తుందని తెలిపారు. శ్రావణపల్లి బ్లాక్ ను వేలం పాటలో పెట్టడాన్ని వ్యతిరేకిస్తూ, సింగరేణి భవిష్యత్తు పెంచేలా, కొత్తగా గనుల కేటాయింపుతో పాటు కార్మికులకు అలవెన్సులపై ఆదాయ పన్ను మాఫీ, సొంతింటి కల సాకారం, కాంట్రాక్టు కార్మికుల వేతనాల పెంపు, కోల్ బెల్ట్ ప్రాంతంలో నిరుద్యోగ సమస్య నివారించడానికి ఉద్యోగ అవకాశాలు కల్పన, అనుబంధ పరిశ్రమలను ఏర్పాటు తదితర డిమాండ్లతో యాత్ర కొనసాగుతుందని, సింగరేణి వ్యాప్తంగా అన్ని వర్గాల కార్మికులు, ప్రజలు ఈ యాత్రకు మద్దతు తెలపాలని కోరారు. మన ఓట్లతో గెలిచిన పాలకులే ప్రభుత్వ అనుబంధ సంస్థలను ప్రైవేటుపరం చేసేలా చట్టాలు చేస్తున్నారని, అందులో భాగంగానే ప్రభుత్వ రంగ సంస్థలైన కోలిండియా, సింగరేణి లను సైతం ప్రైవేట్ వారితో వేలంపాటలో పాల్గొనమని చెబుతున్నారన్నారు. సింగరేణిలో వచ్చే డివిడెంట్ లను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకోవడంలో చూపుతున్న శ్రద్ధ, సింగరేణి భవిష్యత్తును పెంచేలా మాత్రం చూడడం లేదని విమర్శించారు. దానితోపాటే గత ఆర్థిక సంవత్సరం సింగరేణి సాధించిన లాభాలను ఇప్పటివరకు ప్రకటించలేదని, లాభాల ప్రకటనలో ఆలస్యం చేయకుండా వెంటనే గత సంవత్సరం వచ్చిన లాభాలను ప్రకటించి, అందులో నుండి 35 శాతం లాభాల వాటాను కార్మికులకు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ అసెంబ్లీలో సింగరేణి భవిష్యత్తును కాపాడడానికి, తెలంగాణలోని గనులను వేలంపాటలు లేకుండా సింగరేణికి కేటాయించేలా తీర్మానం చేసి, కేంద్రానికి పంపాలని, అదేవిధంగా సింగరేణికి రావాల్సిన బకాయిలను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయాలన్నారు.

## నారాయణపూర్ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షునిగా గుజ్జరి శ్రవణ్ కుమార్ ని గెలిపించండి జాటోతూ రాజు నాయక్



టైమ్స్ ఆఫ్ వార్త - సంస్థాన్ నారాయణపురం

సంస్థాన్ నారాయణపూర్ మండలం పుట్టపాక గ్రామానికి చెందిన గుజ్జరి శ్రవణ్ కుమార్ విద్యార్థి సంఘం నాయకుడిగా అనేక పోరాటాలు విద్యార్థుల సమస్యలపై గళం విప్పి ముందుండి పోరాడినాడు. ఎన్ ఎస్ యుఐ ఆర్గనైజేషన్ గా పని చేస్తూనే క్రమంలోనే పార్టీ కోసం స్థానిక సంస్థల ఎలక్షన్ లో పాల్గొని పార్టీ విజయం కోసం కృషి చేశారు. కాంగ్రెస్ పార్టీకి ఆగస్టు 5వ తారీఖు నుండి యూత్ కాంగ్రెస్ సభ్యత్వాలు ఓటింగ్ మొదలవుతుంది చివరి తేదీ సెప్టెంబర్ 5 వరకు కావున 18 నుండి 35 సంవత్సరాల లోపు ఉన్న యువజన కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు కలిసి గుజ్జరి శ్రవణ్ కుమార్ కి ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించగలరని విలేకరుల సమావేశంలో జాటోతు రాజు నాయక్ అన్నారు ఈ ఎన్నికల అధ్యక్ష బరిలో గుజ్జరి శ్రవణ్ కుమార్. కొండ నవీన్ గౌడ్. ఉప్పల నాగరాజు. చిలువేరు శంకర్. మెగావత్ రెడ్యా నాయక్. చిలువేరు శివలింగం. పోలోజు సాయి. మెరుగు యాదగిరి బరిలో ఉండడం జరిగింది.వీర విధేయుడుగా ఉంటూ కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ హామీలను ప్రజల్లోకి తీసుకువెళ్లడంలో కీలకపాత్ర వహించారు

## మండల పరిషత్ సర్వసభ్య సమావేశం

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని

చింతకాని ఎంపీపీ కోపూరి పూర్ణయ్య అధ్యక్షతన మండల పరిషత్ సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఎంపీపీ పూర్ణయ్య మాట్లాడుతూ తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మరియు ఆర్థిక మంత్రి వర్యులు మల్లు భట్టి విక్రమార్క మధిర నియోజకవర్గని అభివృద్ధి పథంలో నడిపించడానికి చింతకాని మండలానికి కోట్ల రూపాయల నిధులు వెచ్చించారు. అని తెలుపుతూ పంచాయతీ కార్యదర్శులు పారిశుద్ధ విధులలో నిర్లక్ష్యం గా వ్యవహరిస్తున్నారని ఈ ఓ ఆర్ డి ని పంచాయతీ కార్యదర్శులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు

## ఘనంగా గోరింటాకు వేడుకలు



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

పట్టణంలోని మార్కెట్ లోని హనుమాన్ ఆలయంలో వాసవి వనిత క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం మహిళలు గోరింటాకు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు చేతులకు గోరింటాకు పెట్టుకొని, అలరించారు. ఈ సందర్భంగా వాసవి వనిత క్లబ్ అధ్యక్షురాలు గడ్డం సరిత మాట్లాడుతూ, ఆషాడ మాసంలో చేతులకు గోరింటాకు పెట్టుకోవడం మన ఆనవాయితీ అని తెలిపారు. గోరింటాకులో ఎన్నో రకాల మూలికలు దాగి ఉన్నాయని, వాటితో చర్మ వ్యాధులు, ఇతర వ్యాధులు తగ్గే అవకాశం ఉందన్నారు. ఆషాడమాసంలో ప్రతి ఒక యువతి, మహిళ చేతులకు, కాళ్లకు గోరింటాకు పెట్టుకోవడం మన తెలంగాణ సాంప్రదాయమని తెలిపారు. క్లబ్ ఆధ్వర్యంలో పేద విద్యార్థులకు నోటు పుస్తకాలు, పెన్నులు సైతం పంపిణీ చేస్తున్నామన్నారు. ఈకార్యక్రమంలో క్లబ్ సభ్యులు బొడ్డు కవిత, శైలజ ,పద్మ, రవళి,ఉమా ,స్వరూప ,లహరిక ,లత తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బోనాల పండుగ ...



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

బోధన్ మండలంలోని అమ్దాపూర్ గ్రామంలో ఘనంగా బోనాల పండుగను నిర్వహించారు. ఆదివారం బోనాల పండుగను పురస్కరించుకొని గ్రామ పెద్దకాపు జాయ నాగయ్య ఇంటి నుండి మొదటి బోనంతో మొదలు పెట్టి గ్రామంలోని అన్ని కుల సంఘాలు కలిసి మహిళలు బోనాలు ఎత్తుకుని గ్రామంలోని జగజ్జనని ఆలయానికి డప్పు వాయిద్యాల నడుమ ఊరేగింపు నిర్వహించారు. ఆలయ పండితులు పండిత్ రావు కులకర్ణి, పనిందర్ నాథ్ వేద మంత్రోచ్చారాణాల నడుమ దంపతులు జాయ రాజు, సుమలత దంపతులు, గ్రామ పెద్ద కాపులు జాయ నాగయ్య, అడ్డ బొర్ర పల్లన్న, నావాతే నగేష్, పొరెడ్డి గంగాధర్, నమిళ్ళ పెద్ద సాయన్న, బద్రప్ప రత్నాకర్, ద్రౌపతి లక్ష్మణ్, పాశం భూపతి, సిర్ప సుదర్శన్, జిలకరి నవీన్ లు మహంకాళీ అమ్మ వారికి ప్రత్యేక పూజలు చేపట్టారు.వర్షాలు కురిసి పాడి పంటలు సంవృద్ధిగా పండాలని పశు, పక్షాదులు, పిల్లా పాపలు సల్లంగా ఉండాలని , గ్రామంలో ఎలాంటి రోగాలు రాకుండా చూడాలని వేడుకున్నారు. అనంతరం ఆలయం ఎదుట ధ్వజ స్థంభం దగ్గర బలి కార్యక్రమం నిర్వహించారు. ఈ పూజ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ఆయా కుల సంఘాలు, మహిళలు, భక్తులు పాల్గొన్నారు.

## శక్కర్ నగర్ లో ఘనంగా బోనాలు.



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

బోధన్ పట్టణంలోని శక్కర్ నగర్ కాలనీలో ఆదివారం బోనాల పండుగను కాలనీవాసులు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఈ సందర్భంగా మహిళలు భారీ స్థాయిలో బోనాలతో స్థానిక రాజరాజేశ్వరి ఆలయానికి తరలివెళ్లి అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.బోనాల పండుగ ఉత్సవాల నేపథ్యంలో కాలనీలో ఆధ్యాత్మిక వాతావరణం చోటుచేసుకుంది.ఈ కార్యక్రమంలో పెద్దలు, మహిళలు ,యువకులు పాల్గొన్నారు.

# వాడబలిజ సేవా సంఘం ఆధ్వర్యంలో ఘనంగా గంగాదేవి పూజ

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని గోదావరి నది తీరాన ఆదివారం వాడబలిజ సేవా సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బోడెంకి మహేష్ అధ్యక్షతన ఘనంగా గంగాదేవి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోడెంకి చందు హాజరైయ్యారు. ఈసందర్భంగా సంఘం గౌరవాధ్యక్షుడు మల్లయ్య, బోడెంకి చందు మాట్లాడుతూ, మత్స్యకారులకు గోదావరికి తీరని బంధం ఉంటుందని, వాడబలిజ మత్స్యకారులు చేపల వేటకు వచ్చినప్పుడు చల్లగా చూడాలని గంగా దేని కోరుకున్నారు. సబ్బండ కులాలు మంచి, చెడు కార్యక్రమాలన్నీ గోదావరి నదిలో నిర్వహిస్తారాని, ప్రజలందరినీ గంగాదేవి చల్లగా చూడాలని, గంగా మాత ఆశీస్సులు అందరిపై ఉండాలని అమ్మవారిని వేడుకున్నారు. వాడబలిజల అభివృద్ధికి ప్రభుత్వం చేయూతనిచ్చి, గోదావరి నది తీరాన గంగాదేవి గుడి కట్టించాలని, వాడ బలిజ కుల ధ్రువీకరణ సర్టిఫికెట్లు, మత్య సొసైటీలో ప్రాతినిధ్యం ఇవ్వాలన్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి తంగేడి చెట్ల పందిరి వేసి, బోనాలతో, పసుపు కుంకుమలతో అమ్మవారిని కొలిచారు.ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పానెం కుమార్, జిల్లా ఉపాధ్యక్షుడు పిట్టల దశరథం, కోశాధికారి గగ్గురి రాజన్న, మంచిర్యాల పట్టణ అధ్యక్షుడు సత్తన్న, కార్యదర్శి బోడెంకి కుమార్, నాయకులు నాగుల రమేష్, బద్ది దేవేందర్, జిల్లాల శ్రీనివాస్, బోడెంకి మనోజ్, గగ్గూరు తిరుపతి, పానెం పరుశురాం, చిక్కాల నగేష్, ఎర్రోళ్ల రాజేశ్వరి,పిట్టల నాగమణి, బోడంకి లత, పానెం జై శ్రీ, పానెం రాజేశ్వరి, బోడంకి లక్ష్మి, పానెం రూప, బోడంకి సుమ, పానెం మంజుల తదితరులు పాల్గొన్నారు.

## బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి కృషి చేయాలి

**ఆర్పిఐ(ఏ) రాష్ట్ర ఉపాధ్యక్షుడు తుంగపిండి రమేష్**

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-



రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా(ఆథవాలే) పార్టీ శ్రేణులు బడుగు బలహీన వర్గాల సంక్షేమానికై కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను వారికి అందేలా కృషి చేయాలని పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తుంగపిండి రమేష్ సూచించారు. ఆదివారం పట్టణంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు గుడికందుల తిరుపతి అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కమిటీలో పలువురికి బాధ్యతలు అప్పగిస్తూ, వారికి నియామక పత్రాలు అందజేశారు. పార్టీ జిల్లా కమిటీ ఇంచార్జ్ గా పులిపాక శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శిగా గరిగె వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులుగా ధర్మపురి శ్రీనివాస్, లక్కాకుల శ్రీనివాస్, జిల్లా కార్యదర్శిగా ఎండి యాకూబ్ లను నియమిస్తూ, వారికి నియమక్ పత్రాలు అందజేశారు. అనంతరం తుంగపిండి రమేష్ మాట్లాడుతూ, జిల్లాలో పార్టీ బలోపేతానికి నూతన కమిటీ కృషి చేయాలని సూచించారు. ప్రజల పక్షాన నిలబడి, ప్రజా సమస్యలపై పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. ఈ నూతన జిల్లా కమిటీ సభ్యులు మాట్లాడుతూ, తమకు పదవి బాధ్యతలు అప్పగించి, పార్టీలో పని చేసే అవకాశం కల్పించిన పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పసుల రవి, ఉపాధ్యక్షుడు తుంగపిండి రమేష్, తమ నియామకానికి చేసిన పార్టీ జిల్లా అధ్యక్షుడు గుడికందుల తిరుపతి లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## పుట్టినరోజు సందర్భంగా నిరుపేదలకు ఆహారం పంపిణీ



టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

ఎనుకూల ప్రశన కుమార్ పుట్టినరోజు సందర్భంగా జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని మాతాశిశు ప్రభుత్వ ఆసుపత్రి సమీపంలోని నిరుపేదలకు ఆదివారం ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ఆహారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షుడు షేక్ అజీమోద్దీన్ మాట్లాడుతూ, ముందుగా ప్రశన కుమార్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. పెళ్లి రోజులు, పుట్టినరోజులు ఉన్నప్పుడు తమ సొసైటీని సంప్రదించినట్లయితే మీ వంతుగా పేద ప్రజలకు సహాయం చేస్తామని తెలిపారు. దేశంలో ఎంతో మంది ఆకలితో అలమటించిపోతున్నారని, వారందరికీ అందరం కలిసి ఆహారం పెట్టి, దేశంలో ఒక్క ఆకలి చావు లేకుండా చేద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి సహకరించిన ఎనుకూల ప్రశన కుమార్ కు, అతని కుటుంబానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ ఉపాధ్యక్షుడు సుద్దాల ప్రభుదేవ్, మందమర్రి పట్టణ అధ్యక్షుడు నందిపట రాజు కుమార్, సభ్యులు ఎండి జావిద్ పాషా, నాగరాజు, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు ఫిలిం కామర్స్ ఛాంబర్ కు కొత్త అధ్యక్షుడిగా భరత్ భూషణ్

**హైదరాబాద్:** తెలుగు ఫిలిం ఛాంబర్ ఆఫ్ కామర్స్ (టిఎఫ్ సిసి) అధ్యక్షుడిగా దిల్ రాజు పదవీకాలం ముగియడంతో నేడు (జులై 28) ఎన్నికలు నిర్వహించారు. నిర్మాతలు, స్టూడియోల యజమానులు, ఎగ్జిబిటర్లు, డిస్ట్రిబ్యూటర్లు ఓటు హక్కు వినియోగించుకున్నారు. విశాఖకు చెందిన ప్రముఖ డిస్ట్రిబ్యూటర్ భరత్ భూషణ్ తెలుగు ఫిలిం ఛాంబర్ నూతన అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు.

## స్టేట్ లెవెల్ టైక్వాండో ఛాంపియన్షిప్ లో జిల్లాకు మెడల్స్

**జాతీయ స్థాయికి ఎంపికైన గోల్డ్ మెడలిస్టులు**
**కోచ్ కం మేనేజర్ గా వ్యవహరించిన**
**జిల్లా సంఘం కార్యదర్శి మనోజ్ కుమార్**




టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్

తెలంగాణ రాష్ట్ర స్థాయి టైక్వాండో ఛాంపియన్షిప్ లో నిజామాబాద్ జిల్లాకు చెందిన క్రీడాకారులు అద్భుత ప్రతిభను ప్రదర్శించి మెడల్స్ సాధించారు.ఈనెల 27,28 తేదీల్లో హైదరాబాదులోని కోట్ల విజయ్ భాస్కర్ రెడ్డి ఇండోర్ స్టేడియంలో కేడేట్ బాయ్స్ అండ్ గర్ల్స్ విభాగంలో రుత్విక గోల్డ్ మెడల్, సిల్వర్ మెడల్, బ్రాంజ్ మెడల్ సాధించగా సిద్దార్థ గోల్డ్ మెడల్,సిల్వర్ మెడల్ బ్రాంజ్ మెడల్ సాధించారు.భవ్య గోల్డ్ మెడల్, సహస్ర రాథోడ్ గోల్డ్ మెడల్, వినయ్ బ్రాంజ్ మెడల్ సాధించారు.ఈ రాష్ట్ర స్థాయిలో అద్భుత ప్రతిభ ప్రదర్శించి గోల్డ్ మెడల్ సాధించిన విజేతలు ఆగస్టు 1 నుంచి 3 వరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లోని వైజాగ్ లో జరిగే నేషనల్ ఛాంపియన్షిప్ పోటీలలో ప్రాతినిధ్యం వహించారు. జిల్లా నుంచి ప్రాతినిధ్యం వహించి మెడల్స్ సాధించి విజేతలుగా నిలిచిన జిల్లా బృందానికి నిజామాబాద్ జిల్లా తైక్వాండో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కోచ్ కే.మనోజ్ కుమార్ కోచ్కం మేనేజర్ గా వ్యవహరించారు.



జనరల్ న్యూస్
GENERAL NEWS

టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక

సోమవారం,
29-07-2024



## మున్నూరు కాపు విద్యార్థులను సత్కరించిన ఆగ్రోస్ చైర్మన్ కాసుల బాలరాజు



టైమ్స్ ఆఫ్ వార్తు బాన్సువాడ:

మున్నూరు కాపులు విద్యాపరంగా, ఆర్థికంగా రాజకీయంగా అన్ని రంగాల్లో రాణించి సమాజంలో ఉన్నత స్థాయిలో ఉండాలని రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజు అన్నారు. ఆదివారం బాన్సువాడ పట్టణంలోని కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజ్ నివాసంలో పదవ తరగతి, ఇంటర్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన మున్నూరు కాపు విద్యార్థులకు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మున్నూరు కాపులు కష్టపడి పంటలు పండించి అందరితో కలుపుగా ఉండే మున్నూరు కాపులు విద్యారంగంలో మరింత రాణించి ఆర్థికంగా రాజకీయంగా అన్ని రంగాల్లో ముందుండాలన్నారు. విద్య ద్వారానే సమాజాన్ని మార్చవచ్చని విద్యతోనే సమాజంలో మనకు మంచి గుర్తింపు వస్తుందన్నారు. విద్య ద్వారానే జీవితంలో అభివృద్ధి సాధిస్తామన్నారు. ఎంత ఎత్తుకు ఎదిగిన పుట్టిన ఊరును, విద్యాబుద్ధులు నేర్పిన గురువులను మరవద్దన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మున్నూరు కాపు అధ్యక్షుడు మామిండ్ల అంజయ్య, మాజీ జడ్పిటిసి ప్రదీప్ పటేల్ మున్నూరు కాపులు బండి వార్ విజయ్, సత్యనారాయణ, పెట్టకడి అంజయ్య, నీలం లింగం, నాల్చారిశ్రీనివాస్ ,లక్ష్మీనారాయణ,కొట్టం గంగాధర్,బిట్ల సురేందర్, నవీన్, మున్నూరు కాపు విద్యార్థులు, తదితరులు, పాల్గొన్నారు.

## ఎన్నికలలో ఇచ్చిన హామీలను అమలు చేయాలి

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్



కేంద్రలోని బీజేపీ ప్రభుత్వం, రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని సీపీఐఎం పార్టీ జిల్లా కార్యదర్శి రమేష్ బాబు అన్నారు. ఆదివారం బోధన్ అసెంబ్లీ నియోజకవర్గం సిపిఐఎం పార్టీ, బాన్సువాడ నియోజకవర్గం పార్టీ కమిటీల ఆధ్వర్యంలో బోధన్ పట్టణంలోని పీఆర్టీయూ భవనంలో కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం సిపిఐఎం పార్టీ బోధన్ అసెంబ్లీ నియోజకవర్గం ఏరియా కార్యదర్శి యేషాల గంగాధర్ అధ్యక్షతన నిర్వహి ంచారు. ఈ సమావేశానికి సిపిఐఎం పార్టీ జిల్లా కార్యదర్శి రమేష్ బాబు హాజరై మాట్లాడారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా సమస్యల పరిష్కారంలో ఎన్నికలలో ఇచ్చిన హామీలకు సంబంధించి పూర్తి పథకాలకు బడ్జెట్లో పూర్తిస్థాయిలో విడుదల చేయటంలో అంత శ్రద్ధ చూపెట్టినట్లు కనబడటం లేదని ఆరోపించారు. కేంద్ర బీజేపీ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ప్రజలకు అమలు చేయాలని, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ బడ్జెట్లో 6 పథకాలకు సంబంధించిన బడ్జెట్ పూర్తి స్థాయిలో పథకాలకు సరిపడే స్థాయిలో విడుదల చేసి పథకాలను గ్రామస్థాయి నుంచి రాష్ట్ర కేంద్రమైన హైదరాబాదు వరకు కూడా ప్రతి పథకాన్ని ప్రజలకు అందించాలని విజ్ఞప్తి చేశారు. ప్రధానంగా ఎన్నికల్లో హామీ ఇచ్చిన ప్రకారం వితంతులకు, వృద్ధులకు నెలకు 4000 పెన్షన్ వికలాంగులకు నెలకు 6000 పెన్షన్, ఇందిరమ్మ ఇండ్లు, నిర్మించుకోవడానికి ఇల్లు లేని ప్రతి కుటుంబానికి 5 లక్షల రూపాయలు, వ్యవసాయ కూలీలకు కూలి బందు సంవత్సరానికి 12000, రైతులకు రుణమాఫీ ఏకకాలంలో అందరికీ ఒకేసారి రెండు లక్షల రూపు రూపాయలు, ఇంటి స్థలాలు లేని వారికి ఇంటి స్థలాలను పంపిణీ చేయాలన్నారు. ఇప్పటికే బీఆర్ఎస్ ప్రభుత్వంలో నిర్మించిన డబుల్ బెడ్రూమ్ ఇండ్లను పూర్తి చేసి అందించాలన్నారు. ఉపాధి హామీ కూలీలకు ప్రతికూలికి రోజు ఆరు వందల రూపాయలు, ఏడాదికి 210 పని దినాలు, అసంఘటితరంగా కార్మికులకు స్కీం వర్కర్లకు నెలకు తం ఇస్తామన్న 18 వేతనాన్ని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రతి మహిళకు నెలకు ప్రతి కుటుంబానికి 2500 జీవన భృతి వెంటనే అమలు చేయాలన్నారు. బీడీ కార్మికులకు ప్రతి నెల 4000 జీవన భృతి అమలు చేయాలని కోరారు. తదితర సమస్యలన్ని పరిష్కరించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్ర, దేశవ్యాప్తంగా సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జమ్మిశెట్టి శంకర్ గౌడ్, సిపిఐఎం పార్టీ జిల్లా మాజీ కార్యదర్శి మటపతి గంగాధరప్ప, సిపిఐఎం పార్టీ బాన్సువాడ, వర్ని, కోటగిరి ఏరియా కార్యదర్శి నన్నే సాబ్, సిపిఎం పార్టీ ఏరియా కమిటీ సభ్యులు కుప్పిరియాల బాలయ్య, సంఘం గంగాధర్, దండు సాయిలు, దాసి గోపి, షేక్ నజీర్, గయిని రాములు, సింగాడి లక్ష్మణ్, తోకల దత్తు, పల్లికొండ చింటూ, పత్రి ఎల్లప్ప, పేట పోశెట్టి, మద్దెల గంగా రామ్, శివలింగం, అజీమ్, దండు శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## బాన్సువాడ ఎస్సై మోహన్ ఆధ్వర్యంలో వాహనాల తనిఖీలు



టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ:

బాన్సువాడ పట్టణంలో స్థానిక ఎస్సై మోహన్ ఆధ్వర్యంలో ఆదివారం వాహనాల తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ నంబర్ ప్లేట్లు, సరైన పత్రాలు, లేకుండా వాహనాలు నడపకూడదు అన్నారు. ఎవరైనా నిబంధనలు పాటించకపోతే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తీజ్ ఉత్సవాలు...



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

ఉట్ పల్లి గ్రామంలో ఆదివారం గిరిజనులు తీజ్ ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. యువతులు ప్రత్యేక పందిరిని ఏర్పాటు చేసి వారం రోజుల పాటు ఉపవాస దీక్షలతో బుట్టల్లోని గోధుమ గింజలకు నీరును పోశారు. డప్పుచప్పుళ్ల నడమ ప్రత్యేక పూజలు నిర్వహించారు. పందిరిపై నుంచి బుట్టలను తీసి గ్రామ శివారులోని నీటి వనరుల్లో నిమజ్జనం చేశారు. గిరిజన యువతులు, మహిళలు సాంప్రదాయ నృత్యాలు చేశారు. ఈ కార్యక్రమంలో సిఐ నరేష్, రూరల్ ఎస్సై నాగ్ నాథ్, ఏఎస్సై రవీందర్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఆగస్టు 3 నుంచి రాష్ట్రస్థాయి క్యారం పోటీలు

### ఎంట్రీల నమోదు కోసం ఆగస్టు ఒకటి వరకు గడువు

### అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు క్యాతం సంతోష్ కుమార్



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్

తెలంగాణ రాష్ట్ర క్యారం అసోసియేషన్ ఆధ్వర్యంలో మందుల హన్మండ్లు స్మారక రాష్ట్ర స్థాయి సీనియర్ ర్యాంకింగ్ క్యారం పోటీలు నిర్వహించనున్నట్లు తెలంగాణ రాష్ట్ర క్యారం అసోసియేషన్ అధ్యక్షుడు క్యాతం సంతోష్ కుమార్ తెలిపారు. ఈ పోటీలు నిజామాబాద్ జిల్లాలోని భీంగల్ లోని జేబీఎన్ గార్డెన్ లో ఆగష్టు 3 నుంచి 6 వరకు నిర్వహించనున్నట్లు క్యాతం సంతోష్ కుమార్ పేర్కొన్నారు. ఈ టోర్నమెంట్ లో మెన్ విభాగంలో సింగిల్స్, వుమన్ విభాగంలో సింగిల్స్, అదేవిధంగా మెన్ డబుల్స్ ఈవెంట్స్ ఉంటాయన్నారు. ఈ టోర్నమెంట్ కు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రాతినిధ్యం వహించిన క్రీడాకారులు సైతం పాల్గొంటున్నారని తెలిపారు. ఈ టోర్నీలో పాల్గొనేందుకు ఆసక్తి గలవారు ఎంట్రీ ఫీజును ఆగష్టు 1 లోగా చెల్లించి తమ పేర్లను నమోదు చేసుకోవాలన్నారు. మిగతా వివరాల కోసం ఎస్. శోభన్ రాజ్ ను 9440307023 ఈ నెంబర్కు ఫోన్ చేసి సంప్రదించాలన్నారు.

## ఎడపల్లిలో పలు గ్రామాలలో వనభోజనాల సందడి...



టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



ఎడపల్లి మండలంలోని పలు గ్రామాలలో ప్రజలు ఆదివారం వనభోజనాలకు వెళ్లారు. ఈమేరకు ఎడపల్లి,బాపునగర్,పోచారం,ఏఆర్పిక్యాంప్,జన్కంపేట్,జైతపూర్,ఎమ్మెస్సీఫారం,ధర్మారం, వడ్డేపల్లి,మంగల్ పహాడ్, కుర్నాపల్లి, ఠానాకలాన్,అంబెం, గ్రామాలతో పాటు పలు గ్రామాలలో జనాలు కుటుంబ సమేతంగా గ్రామ శివారులోని గుట్ట ప్రాంతాలకు వెళ్లి కుటుంబ సభ్యులతో సంపక్తి భోజనాలు చేశారు. వర్షాకాలం ప్రారంభం కాగానే పస్కారాజులకు నైవేద్యాలు సమర్పించి వనాలలో భోజనాలు ఆన వాయితీగా వస్తుంది. జనాలు గ్రామ పొలిమేర్లో పచ్చిక బయలుమధ్య గడిపేందుకు తమ కుటుంబ సభ్యుల మధ్య పెద్ద ఎత్తున వన భోజనాలకు వెళ్లారు. ఈసందర్భంగా ఉదయం నుండి వనభోజనాల వెళ్లే ప్రజలతో గ్రామాల శివార్లు కొత్త కళ సంతరించుకుంది. కుటుంబ సభ్యులతో ఆటలు ఆడుతూ పాటలు పాడుతూ చాలా సంతోషంగా గడిపారు.

## బీసీ రిజర్వేషన్లు 23 శాతం నుంచి 42% పెంచిన తర్వాతనే స్థానిక సంస్థల ఎలక్షన్స్ నిర్వహించాలి

### బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి చందూరి హన్మాండ్లు....



టైమ్స్ ఆఫ్ వార్తు బాన్సువాడ:

రాష్ట్ర ప్రభుత్వం బీసీ డిక్లరేషన్ లో భాగంగా స్థానిక సంస్థలలో బీసీలకు 23% నుండి 42% పెంచు తామని ప్రకటించడం జరిగింది. అధికారంలోకి వచ్చిన ఆరు నెలల లోపే కులగణన చేపట్టి బీసీ కమిషన్ నివేదిక ఆధారంగా బీసీలకు రిజర్వేష న్పెంచు తామన్నారు. అదేవిధంగా స్థానిక సంస్థలలో బీసీ రిజర్వేషన్ ఉపవర్గీకరణ చేస్తామన్నారు. ఈ విధంగా రిజర్వేషన్లు పెంచడం ద్వారా సుమారుగా పంచాయతీల్లో, మున్సి పాలిటీలో కొత్తగా 23973 మంది బీసీలకు రాజకీయ ప్రాతినిధ్యం లభిస్తుంది. కాబట్టి ప్రభుత్వం పాత రిజర్వేషన్ల ప్రకారం ఎలక్షన్స్ నిర్వహిస్తే బీసీలకు ఇచ్చిన హామీ నెరవేరదు , ఇప్పటికైనా ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం రిజర్వేషన్లు పెంచాలి. ప్రభుత్వం ఏర్పడే సుమారుగా 8 నెలలు గడుస్తున్నా బీసీ రిజర్వేషన్ల రిజర్వేషన్ల పెంపు విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవ హరిస్తుంది.గ్రామ పంచాయతీ సిబ్బందికి ఉద్యోగ భద్రత కనీస వేతన అందజేస్తాం.( గామ పంచాయతీ వార్డ్ మెంబర్లకు గౌరవ వేతనం నెలకు 1500 ఇస్తాం .మాజీ సర్పంచులకు, మాజీ ఎంపీటీసీ సభ్యులకు, మాజీ జెడ్పిటిసి లకు గౌరవపెన్షన్అందజేస్తాం.అదేవిధంగా సర్పంచులు, ఎంపీటీసీ, జడ్పీటీసీ గౌరవ వేతనం పెంచుతాం . మీరు ఇచ్చిన హామీల విషయంలో స్పష్టత వచ్చిన తర్వాతనే ఎలక్షన్స్ నిర్వహించాలి అని బిజెపి కామారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి చందూరి హనుమాన్లు యాదవ్ ఆదివారం ఒక ప్రకటంలో పేర్కొన్నారు.

## భాగ్యనగరం అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉన్నది

### ఆర్ అండ్ బి మినిస్టర్ కోమటిరెడ్డి వెంకటరెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త : యాదాద్రి



కాంగ్రెస్ ప్రభుత్వం హైదరాబాద్ నగర అభివృద్ధికి కట్టుబడి ఉందని, అందులో భాగంగా ప్రభుత్వం ప్రకటించిన బడ్జెట్లో అధిక మొత్తంలో డివి కేటాయించడం జరిగిందని తెలంగాణ రాష్ట్ర ఆర్ అండ్ బి మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. ఆదివారం హైదరాబాద్ మహానగరంలోని అతిపురాత్ర కట్టడం చార్మినార్ ఆగ్నేయ భాగంలో కలిగి ఉన్న భాగ్యలక్ష్మి అమ్మవారి గుడిని క్యాబినెట్ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తో పాటు బడంపేట మేయర్ పారిజాత నర్సింహారెడ్డి, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి పోత్నాక్ ప్రమోద్ కుమార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కృష్ణారెడ్డి, పడిగేల ప్రదీప్ లు దర్శించుకుని ప్రతీక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఆలయం ఎంతో ప్రాచీనమైందని, పూర్వం ఈ ఆలయం పేరు మీదనే హైదరాబాదును భాగ్యనగరం అని పిలిచేవారని ఆయన గుర్తు చేశారు. భాగమతి పేరు మీద నవాబులు హిందువు సోదరుల కోసం అప్పట్లో చార్మినార్ కు ఆగ్నేయ దిశలో భాగ్యలక్ష్మి అమ్మవారి ఆలయాన్ని నిర్మించారని చరిత్రకారులు తెలుపుతున్నారని మంత్రి వివరించారు.ఆషాడ మాసం మొదటి వారంలో గోల్కొండ కోట బోనాల ఉత్సవాలు ప్రారంభం అవుతాయని, అనంతరం హైదరాబాద్ సికింద్రాబాద్ నగరాల్లోని ఆలయాలలో ఘనంగా బోనాల పండుగ ఉత్సవాలను నిర్వహించ బడుతుందని అందుకు మా ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసిందని ఆయన తెలిపారు.1813లో హైదరాబాద్ సికింద్రాబాద్ నగరాలలో ప్రాణాంతక ప్లేగు వ్యాధి జంట నగరాలలో విజృంభించడంతో అప్పట్లో ఈ ప్రాంత ప్రజలందరూ మాతృదేవతలను పూజించడంతో వ్యాధి తగ్గిందని ఆయన గుర్తు చేశారు. నాటినుండి నేటి వరకు సాంప్రదాయ సిద్ధంగా ప్రతి ఆశలమాసాలో భాగ్యనగరమంత బోనాల పండుగ వేడుకలు అంగరంగ వైభవంగా జరుపుకుంటారని ఆయన తెలిపారు. అమ్మవారి ఆకాంక్షల అనుగుణంగా రాష్ట్ర ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని వారు పూజించారు. పేదలకు రైతన్నలకు అండగా ఉండటమే కాంగ్రెస్ ప్రభుత్వం ధ్యేయమని కోమటిరెడ్డి తెలిపారు.

## బోనాల ఉత్సవాలలో పాల్గొన్న వీడీసీ మాజీ అధ్యక్షుడు



టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్

బిక్కనూరు మండలంలోని రామేశ్వర పల్లి మాజీ గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు తక్కల నర్సారెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి ఆదివారం ఆషాడమాసపు బోనాలు సందర్భంగా హైదరాబాద్ బోడుప్పల్ లో నిర్వహించిన ఉత్సవాలలో పాల్గొని అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాలు సమృద్ధిగా కురిచి ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని అమ్మవారిని వేడుకున్నట్లు తెలిపారు.

## ఎమ్మెస్సీఫారం గ్రామంలో పోచమ్మ తల్లికి ఘనంగా బోనాలు...

టైమ్స్ ఆఫ్ వార్త -ఎడపల్లి





ఎడపల్లి మండలం ఎమ్మెస్సీఫారం గ్రామంలో గ్రామ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం అత్యంత నియమనిష్టలతో పోచమ్మ తల్లికి బోనాలు సమర్పించి తమ మొక్కులను తీర్చుకున్నారు. బోనాల పండుగ సందర్భంగా గ్రామస్తులు డప్పు వాయిద్యాలతో పోచమ్మ గుడి వద్దకు వెళ్లి బోనాలు సమర్పించారు. ఈ సందర్భంగా గ్రామ కమిటీ అధ్యక్షుడు గోపీకుమార్ మాట్లాడుతూ... గ్రామ ప్రజలు తమ గ్రామాన్ని సుభిక్షంగా ఉంచాలని పోచమ్మ తల్లిని వేడుకున్నారు. గ్రామంలో గ్రామస్తులు ఆయు రారోగ్యాలతో పాడిపంటలు సమృద్ధిగా పండాలని కోరుతూ ప్రతి ఏటా తమ గ్రామంలో పోచమ్మ తల్లికి బోనాలు సమర్పించుకోవడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపధ్యక్షుడు నాగరాజు, సెక్రటరీ చారయ్య,కోశాధికారి గంగాధర్,గ్రామపెద్దలు అన్నారం ఆనంద్, జింకరాజయ్య, రాజేళ్ల, రాజు, బాబు,కిరణ్, రాకేష్, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## మన్ కీ బాత్ ప్రోగ్రాం వీక్షిస్తున్న బిజెపి అసెంబ్లీ కన్వీనర్ గుడుగుట్ల శ్రీనివాస్ గుప్తా....



టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ:

భారతదేశ ప్రధాని నరేంద్ర మోడీ ఆదివారం నిర్వహించిన మన్ కీ బాత్ ప్రోగ్రాం ని బాన్సువాడ నియోజకవర్గం బిజెపి అసెంబ్లీ కన్వీనర్ గుడుగుట్ల శ్రీనివాస్ గుప్తా తన స్వగృహంలో కుటుంబ సభ్యులతో బిజెపి నాయకులు, కార్యకర్తల తో కలిసి వీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనకి బాత్ ప్రోగ్రాం ద్వారా ఎన్నో మంచి మంచి విషయాలు అవగతం అవుతాయని తెలియజేశారు. బాన్సువాడ నియోజకవర్గం లోని బిజెపినాయకులు,ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాల ప్రతినిధులు, కుటుంబ సభ్యులందరూ, తప్పకుండా విని భారత దేశంలో భారతీయ జనతా పార్టీ చేస్తున్న అభివృద్ధి, ప్రజా సంక్షేమ కార్యక్రమాలను తెలుసుకొని ప్రజలకు వివరించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు, పాల్గొన్నారు.

## ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో మహంకాళి బోనాలు



టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్

మండల కేంద్రంలో మహంకాళి బోనాల పండుగ అమ్మవారికి ప్రత్యక్ష పూజలు చేశారు ముడుపులు చెల్లించుకున్నారు వర్షాలు సకాలంలో కురవాలని అమ్మవారిని పూజించారు ప్రతి ఒక్కరు సుఖశాంతులతో ముదిరాజ్ సంఘం ప్రతినిధులు కోరారు ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం అధ్యక్షులు బండి రాములు గజ్జల బిక్షపతి మాజీ సర్పంచ్ తునికి వేణు నంద రమేష్ బోండ్ల రామచంద్రం ముదిరాజ్ సంఘ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## బాధిత కుటుంబానికి అండగా పోలీసులు



టైమ్స్ ఆఫ్ వార్త బిక్కనూర్

తాను చనిపోతూ అవయవ దానం చేసి మరో నలుగురికి ప్రాణం పోసిన మెట్టు ప్రవీణ్ (పెద్దమల్లారెడ్డి) కుటుంబానికి భిక్కనూరు పోలీసులు అండగా నిలిచారు.భిక్కనూరు సిఐ సంపత్ కుమార్,ఎస్ఐ సాయికుమార్ లు ప్రవీణ్ కుటుంబ పరిస్థితులను తెలుసుకొని వారికి రూ.6 వేలు విలువగల మూడు నెలలకు సరిపడా నిత్యవసర వస్తువులను అందించారు. ఆదివారం సిద్ధరామేశ్వర ట్రస్ట్ సభ్యులు ఈ నిత్యవసర వస్తువులను ప్రవీణ్ కుటుంబ సభ్యులకు అందించారు.ఈ సందర్భంగా తమకు అండగా నిలిచిన భిక్కనురు సిఐ మరియు ఎస్సైలకు ప్రవీణ్ భార్య రేఖ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిద్దరామేశ్వర ట్రస్ట్ సభ్యులు ఉన్నారు

# పులోరియా.. పులోరియా..

### నిజామాబాద్ లో ఘనంగా ఊర పండగ

### జనసంద్రమైన ఇందూరు నగరం

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కల్చరల్

నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని వీధుల్లో ఊరేగిన గ్రామ దేవతలు "సరి" కోసం భక్తులు పోటీ పడి దక్కించుకున్నారు. ఈ ఊర పండుగను సర్వసమాజ్ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. డప్పు దరువుల మధ్య పోతరాజుల విన్యాసాలు, శివసత్తుల పూనకాలు అమ్మవార్లను నగర వీధుల్లో ఊరేగించారు. శోభాయాత్రలో నగరం అంతా జన సంద్రమైంది. ఉదయం తేలు మైసమ్మ గద్దె ఖిల్లా వద్ద అమ్మవార్లకు ప్రత్యేక పూజలు సర్వ సమాజ్ కమిటీ సర్వసమాజ్ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే యెండల లక్ష్మీనారాయణ, ప్రధాన కార్యదర్శి బంటు రాజేశ్వర్, ఊర పండగ కన్వీనర్ రామర్తి గంగాధర్, కో- కన్వీనర్ ఆదే ప్రవీణ్, కోశాధికారి పట్వారి కిషన్, నాయకులు నరాల రత్నాకర్, బాలకిషన్, స్వామి యాదవ్ ఆధ్వర్యంలో శారదాంబ గద్దె, తేలు మైసమ్మ గద్దె వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అర్బన్ ఎమ్మెల్యే



దన్ పాల్ సూర్యనారాయణ గుప్తా పాల్గొని పూజలు నిర్వహించారు. నగరం అంత జన సంద్రంలా మారింది. పొట్టేల ఊరేగింపు సందర్భంగా భక్తులు తొట్టెల కింది నుంచి దూరుతూ భక్తిని చాటుకున్నారు. కష్టాల నుంచి కాపాడాలని ఎదురొచ్చి కొబ్బరికాయలు కొట్టారు. తొట్టెలు వినాయక్ నగర్, ఎల్లమ్మ గుట్ట, దుబ్బ వైపుగా వెళ్లి ఆలయాలకు చేరుకున్నాయి.



సర్వ సమాజ్ ఆధ్వర్యంలో నిర్వహించే ఈ పండుగకు ఎప్పుడు లేనంతగా భక్తులు పాల్గొనడం విశేషం.

## ఎల్లమ్మ బండలో అంగరంగ వైభవంగా బోనాల సంబరాలు



టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

హైదరాబాద్ ఆషాడ బోనాల ఉత్సవాల సందర్భంగా 124 ఆల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మ బండలోని భక్తులు, స్థానిక మహిళలే కాకుండా మహాత్మాగాంధీ నగర్ కి చెందిన బిందు గౌడ్, స్నేహ గౌడ్, శ్వేత గౌడ్ అనే విద్యార్థినులు కుటుంబ సమేతంగా బోనం సమర్పించి సందడి చేసారు. తెలంగాణ సంస్కృతి ఉట్టిపడేలా అమ్మాయిలు బోనమెత్తి డప్పు దరువులతో ఊరేగింపుగా కనక దుర్గ ఆలయానికి వెళ్లి అమ్మవారికి బోనాలు సమర్పించిన దృశ్యాలు స్థానికులను అబ్బురపరచాయి....

## ఘనంగా ఆషాడ మాస బోనాల ఉత్సవాలు...

### ప్రత్యేక పూజలు చేసిన ఇంచార్జి బండి రమేష్, శేరి సతీష్ రెడ్డి



టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

కూకట్పల్లి నియోజకవర్గ పరిధిలో ఆషాడ మాస బోనాలు ఆదివారం ఘనంగా జరిగాయి ఊరువాడ అమ్మవారి కీర్తనలు మార్మోగాయి. ఆలయాలను సర్వాంగ సుందరంగా విద్యుత్ దీపాలతో పూలమాలతో అలంకరించారు. మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చి అమ్మవారికి బోనాలు సమర్పించారు. కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని డివిజన్లు హైదర్ నగర్ లో మైసమ్మ, కెపిహెచ్బి కాలనీ లో నల్ల పోచమ్మ, అల్లాపూర్, మూసాపేట లో భరత్ నగర్ లో ని చిత్తారమ్మ బాలానగర్లోని అమ్మవారి ఆలయాలను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు ఆయన శుభాకాంక్షలు అందజేశారు ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్య అష్టైశ్వర్యాలతో విలసిల్లాలని ఆకాంక్షించారు. కమిటీ నిర్వాహకులు భక్తులు రాక సందర్భంగా ఆలయాల వద్ద పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేశారు మంచినీళ్లు ప్రసాదం అన్నదానం వంటి ఏర్పాట్లు చేశారు. కాంగ్రెస్ నాయకులు నాగిరెడ్డి, బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు , మాజీ అధ్యక్షులు షేరి సతీష్ రెడ్డి పుష్ప రెడ్డి లక్ష్మయ్య, కాంగ్రెస్ సీనియర్ గొట్టిముక్కల వెంకటేశ్వరరావు , బుట్టొ రాంబాబు నూతి రాంబాబు నాయుడు సత్యం గౌడ్ తదితరులు పాల్గొన్నారు...

## కిష్టాపూర్ వాసికి రాష్ట్రస్థాయి ప్రధాన కార్యదర్శిగా ఎంపిక

టైమ్స్ ఆఫ్ వార్తు బాన్సువాడ:




బాన్సువాడ నియోజకవర్గం బీర్కూరు మండలంలోని కిష్టాపూర్ గ్రామానికి చెందిన కర్క సిద్దుకు అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార కమిటీలో తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎంపిక కవడంతో మండల వాసులతో పాటు కిష్టాపూర్ గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఖమ్మం జిల్లాలో నిర్వహించిన అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార తెలంగాణ రాష్ట్ర నూతన కార్యవర్గాన్ని ఎంపిక చేశారు. ఇందులో భాగంగా కర్క సిద్దును రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా, బీర్కూరు మండల కేంద్రానికి చెందిన కొండలవాడి మాదప్ప గురు స్వామిని జోనల్ సెక్రెటరీగా ఎంపీగా చేశారు. ఏ బి ఏ పి సమావేశంలో రాష్ట్రస్థాయిలో కిష్టాపూర్, బీర్కూరు వాసులకు చోటు లభించడంతో మండల వాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా పలువురు అయ్యప్ప భక్తులు కర్క సిద్దు, మాదప్ప గురు స్వాములకు శుభాకాంక్షలు తెలిపారు.

## ఆషాఢమాసం బోనాల ఉత్సవాల లో పాల్గొన్న ఏ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి...



టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

ఆషాఢమాసం బోనాల ఉత్సవాల సందర్భంగా కూకట్ పల్లి నియోజకవర్గం లోని బాలానగర్ డివిజన్ లోని ఫిరోజ్ గూడ (ఆలయ కమిటీ ఆధ్వర్యంలో)ఫలారం బండి ఊరేగింపును ప్రారంభించి, సాయి నగర్ సాయి నేతృత్వంలో తొట్టెల ఉరేగింపుకు ముఖ్య అతిధిగా హాజరై, రాజీవ్ గాంధీ నగర్ లో బందీగా బాలనర్సింహ ఆధ్వర్యంలో జరిగిన ప్రత్యేక పూజలలో పాల్గొన్న ఏ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి, మేడ్చల్ డిస్ట్రిక్ ఫిషెర్మన్ వైస్ చైర్మన్ ఆకుల నరేందర్ , మూక్తర్, మోహన్ ,గోపీ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు, భక్తులు పాల్గొన్నారు..

## శ్రీ శ్రీ చిత్తారమ్మ తల్లి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు

### నిర్వహించిన మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అధ్యక్షులు

### హరివర్ధన్ రెడ్డి, సత్యం శ్రీరంగం, తూము వేణు



టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

కూకట్ పల్లి నియోజకవర్గం మూసాపేట్ డివిజన్లో గల శ్రీ శ్రీ చిత్తారమ్మ తల్లి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అధ్యక్షులు హరివర్ధన్ రెడ్డి, జిల్లా ఇంచార్జ్ సునీత మహేందర్ రెడ్డి, కుకట్పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్, పిసిసి అధికార ప్రతినిధి సత్యం శ్రీరంగం, బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు భక్తులు ప్రజలు పాల్గొన్నారు..

## పలు ఆలయాలలో నిర్వహించిన బోనాల పండుగ

### ఉత్సవాలలో పాల్గొన్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు

### వడ్డేపల్లి రాజేశ్వరరావు....

### అమ్మవార్ల ఆశీస్సులతో ప్రజలంతా కూడా సుఖసంతోషాలతో

### ఆనందంగా ఉండాలి... రాజేశ్వర్ రావు



టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

ఆషాడ మాసం చివరి ఆదివారం నాడు బోనాల పండుగ సందర్భంగా కూకట్ పల్లి నియోజకవర్గ పరిధిలోని కూకట్ పల్లి డివిజన్, ఫతేనగర్ డివిజన్, మూసాపేట్ డివిజన్ బాలాజీ నగర్ డివిజన్ నందు పలు ఆలయాలలో నిర్వహించిన బోనాల పండుగ ఉత్సవాలలో పాల్గొన్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు, ఆలయ కమిటీ సభ్యులు రాజేశ్వరరావు కి ఘన స్వాగతం పలికారు, అనంతరం వడ్డేపల్లి రాజేశ్వరరావు మాట్లాడుతూ ప్రజలంతా కూడా సుఖసంతోషాలతో ఆనందంగా ప్రశాంత వాతావరణంలో ఈ యొక్క పండుగను జరుపుకోవాలని కోరుకుంటున్నాను అని తెలంగాణ ప్రజలందరికీ బోనాల పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు....



జనరల్ న్యూస్
GENERAL NEWS

టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక

సోమవారం,
29-07-2024



# కమ్యూనిస్టు విప్లవ పోరుకెరటం కామ్రేడ్ రాయల చంద్రశేఖర్

- సిపిఐ (ఎం.ఎల్) మాస్ లైన్ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ పి.రంగారావు
- ఖమ్మంలో కామ్రేడ్ రాయల చంద్రశేఖర్ సంస్మరణ సభ
- హాజరై నివాళులర్పించిన మంత్రులు, ఎమ్మెల్యేలు, కమ్యూనిస్టు విప్లవ పార్టీలు, పౌర హక్కుల నాయకులు







టైమ్స్ఆఫ్ వార్త-ఖమ్మం జిల్లా:

కామ్రేడ్ రాయల చంద్రశేఖర్ ఐదు దశాబ్దాల విప్లవోద్యమ చరిత్రలో ఎన్నో తుపాకీ తూటాలను ధిక్కరించి, పోలీసుల చిత్రహింసలు, జైలు నిర్బంధాలను ఎదుర్కొని, ప్రజా పంథా మార్గంలో ప్రజలను నడిపించి, విప్లవోద్యమానికే వన్నె తెచ్చాడని, నేటి భూస్వామ్య లక్షణాలు కలిగిన పెట్టుబడిదారీ వ్యవస్థను కూల్చి, దోపిడి, పీడన, అసమానతలు లేని సమ సమాజ స్థాపన కోసం జరిగే ప్రజా, విప్లవ పోరాటంలో నిత్యం చిరస్మరణీయుడని, అరుణ పతాక రెపరెపల్లో చంద్రశేఖర్ కృషి వర్ధిల్లుతుందనీ సిపిఐ ఎం.ఎల్ మాస్ లైన్ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ పోటు రంగారావు అన్నారు. ఆదివారం ఖమ్మం జిల్లా కేంద్రంలోని ఎస్సార్ గార్డెన్ లో సిపిఐ ఎం.ఎల్ మాస్ లైన్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు కె.రమ అధ్యక్షతన అమరుడు కామ్రేడ్ రాయలచంద్రశేఖర్ సంస్మరణ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా పోటు రంగరావు మాట్లాడుతూ..కామ్రేడ్ రాయల చంద్రశేఖర్ 17, 18 సంవత్సరాల లేత యవ్వన కాలం నుంచి మరణించే 68 ఏండ్ల దాకా విప్లవోద్యమంలో నీతి, నిజాయితీ, నిబద్ధతతో ఉన్నాడని గుర్తు చేశారు. పార్టీలో ఉన్నత స్థాయి కమిటీలకు ఎదిగాడని, మరణించే నాటికి సి.పి.ఐ.(యం.ఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా) కేంద్ర కంట్రోల్ కమీషన్ చైర్మన్ గా కొనసాగుతున్నాడని తెలిపారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట కాలం నుండి నేటి విప్లవోద్యమం వరకు కుటుంబం అంతా ప్రజల కోసం అంకితమై పనిచేయడం చాలా గొప్ప విషయమని అన్నారు. విప్లవోద్యమ అగ్రనేత, 5 దశాబ్దాలు అజ్ఞాత జీవితం గడిపి అమరుడైన రాయల సుభాష్ చంద్రబోస్ (రవన్న ) అడుగు జాడల్లో కామ్రేడ్ రాయల చంద్రశేఖర్ నడిచాడని గుర్తు చేశారు. కామ్రేడ్ రాయల చంద్రశేఖర్ ఉద్యమచరిత్ర, కుటుంబ చరిత్ర ఘనమైనది. 5 దశాబ్దాల ఆయన పోరాటదారి గొప్పది. ప్రజాపంథా మార్గం కోసం ఆయన తపన ఉన్నతమైనది. మొక్కవోని దీక్షతో ప్రజల వెంట నడిచిన తీరు ఆదర్శనీయమైనది. ఎర్ర జెండాకు ఔన్నత్యాన్ని తెచ్చిన ఆయన పోరాట స్మృతులు సదా స్మరించదగినవి. అవే మనకు మార్గ దర్శకాలు కావాలి. కామ్రేడ్ రాయల చంద్రశేఖర్ ఆయన జీవితకాలంలో విప్లవోద్యమ అరుణ పతాక కింద చేసిన కృషిని ప్రజలంతా ముందుకు తీసుకుపోవాలని కోరారు. ఈ సంస్మరణ సభకు తెలంగాణ రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య, అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య తెలుగు రాష్ట్రాల కన్వీనర్ విమలక్క, నాయకురాలు నిర్మల, ఓపిడిఆర్ జాతీయ కార్యదర్శి భాస్కర్ రావు, రైల్వే యూనియన్ రాష్ట్ర నాయకులు మర్రి యాదవ రెడ్డి, ఆంధ్రప్రదేశ్ పౌర హక్కుల సంఘం రాష్ట్ర కార్యదర్శి శ్రీమన్నారాయణ, సిపిఐ ఎం.ఎల్ మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కేజీ రామచందర్, చిన్న చంద్రన్న, కెచ్చల రంగన్న, వి.ప్రభాకర్, ఎం.కృష్ణారెడ్డి, గోకినపల్లి వెంకటేశ్వర్లు కామ్రేడ్ రాయల చంద్రశేఖర్ అన్న చిత్రపటానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులర్పించారు. అనంతరం సంతాప సందేశాన్నిచ్చారు. కామ్రేడ్ వై.కే, కామ్రేడ్ ఎస్.వి. నాయకత్వంలో గల సిపిఐ ఎం.ఎల్ న్యూడెమోక్రసీ పార్టీలు సంతాప సందేశాన్ని పంపించి, జోహార్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య కళాకారులు కామ్రేడ్ రాయల చంద్రశేఖర్ ను స్మరిస్తూ రాసి, పాడిన విప్లవ గేయాలు పార్టీ కార్యకర్తలను కంటతడి పెట్టించి, కర్తవ్యాన్ని గుర్తుచేశాయి. దీంతో ఒక్కసారిగా హాలంతా ఒత్తుకుంటాం కంటతడిని- ఎత్తుకుంటాం ఎర్రజెండాను అంటూ దిక్కులు పిక్కటిల్లేలా నినాదాలు చేస్తూ రాయల చంద్రశేఖర్ కు విప్లవ జోహార్లు అర్పించారు.

## మహిళా శక్తితో ఆర్థికంగా ఎదగాలి

### సెర్ప్-డిఆర్డిఏ కమ్యూనిటీ కోఆర్డినేటర్ గోలి కొమురయ్య



టైమ్స్ఆఫ్ వార్త-వర్ధన్నపేట:

మహిళలు ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహిళా శక్తి పథకాన్ని వినియోగించుకొని వ్యాపార వాణిజ్య రంగాల్లో మరింతగా ఎదగాలని డిఆర్డిఏ-సెర్ప్ కమ్యూనిటీ కోఆర్డినేటర్ గోలి కొమురయ్య సూచించారు. ఆదివారం మండలంలోని ఇల్లందలో గంగ, తుంగభద్ర గ్రామైక్య సంఘాల వార్షిక మహాసభ పద్మశాలి భవన్‌లో నిర్వహించారు. ఈ సమావేశంలో కొమురయ్య పాల్గొని, మాట్లాడారు. వివో ప్రతినిధులు వార్షిక నివేదికలోని ఆదాయ, వ్యయాలు, ఆస్తి బాధ్యతలను చదివి వినిపించారు. ఇప్పటివరకు వార్షిక ఆదాయము రూ.7,93,539.37 రాగా, 2024-25 సంవత్సరానికి వార్షిక ప్రణాళికను రూపొందించగా సభ్యులందరూ ఆమోదించారు. ఈ సందర్భంగా కొమురయ్య మాట్లాడుతూ... వివోల ద్వారా ప్రభుత్వం అందించే సేవలను మహిళలు సద్వినియోగం చేసుకొని, మహిళా సాధికార దిశగా ప్రయాణించాలని ఉద్బోధించారు. ఈ సమావేశంలో మండల అధ్యక్షురాలు ఎడ్ల అరుణ, ఎస్వీఈపి, సిఆర్పి మహబూబా, బొంతల మౌనిక, ప్రతినిధులు మోడం కవిత, స్వప్న, ఎల్లమ్మ, సుమలత, నీరజ ఆకుల, కత్తి స్రవంతి లు మహిళా సంఘాల ప్రతినిధులు, సభ్యులు పాల్గొన్నారు.

## డయల్ 100 కాల్‌కు స్పందించిన ఐనవోలు పోలీసులు

### అక్రమ ఇసుక తవ్వకాల రవాణాతో రెండు జెసిబిలు, ఒక టిప్పర్ లారీ సీజ్

### పోలీసులకు అభినందనలు తెలిపిన ప్రజలు

టైమ్స్ఆఫ్ వార్త-వర్ధన్నపేట:





హనుమకొండ జిల్లా ఐనవోలు మండల పరిధిలోని రెండు గ్రామాలకు చెందిన వారు డయల్ 100 కు కాల్ చేసి ఐనవోలు పోలీసులకు ఆదివారం సమాచారం ఇచ్చారు. మండల ప్రజల సమాచారానికి స్పందించి పోలీసులు రంగంలోకి దిగారు. శనివారం వరంగల్ పోలీస్ కమిషనరేట్ లో 100 డయల్ సమాచారానికి పోలీసు అధికారులు స్పందించాలని పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా వరంగల్ పరిధిలోని పోలీసులకు సమావేశం నిర్వహించి, 100 డయల్ కాల్ చేసిన ప్రతి ఫిర్యాదుపై తక్షణమే స్పందించాలని కచ్చితంగా ఆదేశాలు జారీ చేసిన సంగతి తెలిసిందే. ఈ విషయమై వచ్చిన 100 డయల్ కాల్ ఆధారంగా ఐనవోలు పోలీసులు స్పందించారు. ఎస్సై పస్తం శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం... ఐనవోలు మండలం లింగమోరిగూడెం గ్రామంలో అక్రమంగా నిలువ చేసిన ఇసుక తరలిస్తున్నారని, పున్నేలు గ్రామ శివారులోని వడ్డెరగూడెంలో ఎలాంటి అనుమతులు లేకుండా నిలువ చేసిన మొరం తరలిస్తున్నారని పోలీసులకు సమాచారం అందింది. ఈ మేరకు ఐనవోలు పోలీసులు తక్షణమే స్పందించి, సంఘటన స్థలానికి చేరుకుని, ఈ విషయమై ఎలాంటి అనుమతులు లేకుండా రవాణా చేయడానికి ప్రయత్నిస్తున్న రెండు జెసిబిలు, ఒకటిప్పర్ లారీని అదుపులోకి తీసుకొని, కేసు నమోదు చేసినట్లు ఎస్సై శ్రీనివాస్ తెలిపారు. ఎవరైనా అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేసినా, చట్టవ్యతిరేక పనులు చేసినా చర్యలు తప్పవని ఎస్సై శ్రీనివాస్ హెచ్చరించారు. 100 డయల్ కాల్ ద్వారా సమాచారం ఇవ్వగానే క్షణాల్లో స్పందించి చర్యలు చేపట్టిన పోలీసుల బాధ్యతల పట్ల గ్రామీణ ప్రాంతాల (స్థానిక) ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఐనవోలు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## అభివృద్ధిలో గ్రామ ప్రజల సహకారం మరువలేనిది

### -మాజీ సర్పంచ్ దయామణి

### పంచాయితీ పాలకవర్గాన్ని,బదిలీ అయిన అదికారులను సన్మానించిన పిసిసి సభ్యులు పైడిపల్లి కిషోర్



టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్

మండల పరిధిలోనే కలకోట గ్రామపంచాయతీలో ఆదివారం పంచాయతీ మాజీ సర్పంచ్,మాజీ వార్డు సభ్యులను,ఉద్యోగ రీత్యా బదిలీ అయిన పంచాయతీ సెక్రెటరీని,ఉపాధ్యాయులను, ఆశ కార్యకర్త ను ఘనంగా సత్కరించిన గ్రామ ప్రజలు.ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో మధిర నియోజకవర్గ పీసీసీ సభ్యులు పైడిపల్లి కిషోర్ కుమార్ మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాల పదవీకాలంలో గ్రామపంచాయతీ అభివృద్ధిలో మాజీ సర్పంచ్ యంగల దయామణి,వార్డు సభ్యులు కీలకపాత్ర పోషించారని అన్నారు, ఉద్యోగరీత్యా బదిలీ అయిన సెక్రటరీ బుద్ధుల లక్ష్మి సేవలను ఆయన కొనియాడారు,విద్యాభోధనలో పాఠశాల ఉపాధ్యాయులు జ్ఞానీ, సలీమ్, కోటి మురళి, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, నాగేశ్వరావు పిల్లల పట్ల నిబద్ధత కలిగి పాఠ్యాంశాలు బోధించారని వారు బదిలీ కావటం కొంత బాధాకరమైనప్పటికీ ఉద్యోగ ధర్మం అని అన్నారు, గ్రామ పెద్ద మాజీ సర్పంచ్ తోటపల్లి సాల్మన్ మాట్లాడుతూ గ్రామములోని అన్ని పార్టీల నాయకులు కలిసి పదవీ కాలం పూర్తి అయిన ప్రజా ప్రతినిధులను,బదిలీ అయినా ఉద్యోగస్తులను ఘన సన్మానం చేయటం మంచి పరిణామం అని అన్నారు, మాజీ సర్పంచ్ యంగల దయామణి మాట్లాడుతూ గ్రామ అభివృద్ధిలో ప్రజల సహకారం మరువలేనిదని అన్నారు, సెక్రటరీ బుద్ధుల లక్ష్మి మాట్లాడుతూ కలకోట గ్రామపంచాయతీతో ఆత్మీయ సంబంధాన్ని కలిగి ఉన్నానని ఈ గ్రామం నుంచి బదిలీ కావటం కొంత బాధ కలిగిస్తుందని అయినా తప్పదని గద్గత స్వరంతో అన్నారు, రిటైర్డ్ ఉపాధ్యాయులు ఏం డి సలీం మాట్లాడుతూ గ్రామస్తుల సన్మానం మాకు ఆత్మీయ సంతృప్తిని ఇచ్చిందన్నారు, ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు పైడిపల్లి కిషోర్ కుమార్,సెక్రటరీ బుద్ధుల లక్ష్మి, మాజీ సర్పంచ్ యంగల దయామణి, మాజీ ఉప సర్పంచ్ చావా హరిత, వార్డు సభ్యులు, యంగల వెంకటేశ్వర్లు, కుడుపుగంటి పురుషోత్తం, ధర్నాసి ఆంజనేయులు, బలుగూరి రత్తమ్మ, తోటపల్లి నాగరత్నం,గ్రామ పెద్దలు తోటపల్లి సాల్మన్, చావా లక్ష్మణరావు,యంగల మోహన్ రావు, యంగల సుందర్ రావు,తోటపల్లి దావీదు,మాజీ విద్యాకమిటి చైర్మన్ యంగల ఆనందరావు,కిరణ్,మాతంగి శ్రీనివాసరావు, తోటపల్లి ఏసు, బందెల ముత్తయ్య, యంగల ఏలిసు, ఇటికాల శ్రీనివాసరావు, యంగల కనకయ్య, తోటపల్లి ఏలీయా,పెద్దప్రోలు సుధాకర్ రావు, పైడిపల్లి కమలాకర్,పంచాయితీ కార్మికులు బాబు, కిరణ్ చందు తదితరులు పాల్గొన్నారు.

## బాన్సువాడ జర్నలిస్ట్ కాలనీలో ఘనంగా ఆషాడ బోనాల మహోత్సవ వేడుకలు..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ మున్సిపాలిటీ పరిధిలోని జర్నలిస్టు కాలనీలో బోనాల ఉత్సవాలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. శాసనసభ్యులు మాజీ శాసనసభాపతి ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజ్ ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. జర్నలిస్టు కుటుంబాల సభ్యులు బోనాలతో ఊరేగింపు వెళ్లి అమ్మవారికి బోనాలు సమర్పించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు పోచారం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ పంటలు పుష్కలంగా పండి, రాష్ట్ర ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు. జర్నలిస్టు కాలని నుండి డబుల్ బెడ్ రూం లో గల ఎల్లమ్మ ఆలయం వరకు బ్యాండ్ మేళాల తో ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు చందు, నరేష్, సుధాకర్ గౌడ్, రాజేశ్వర్ రెడ్డి, శ్రీనివాస్, తదితర విలేకరులు, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## రాష్ట్ర మారథాన్‌లో మండల విద్యార్థులు ప్రతిభ

టైమ్స్ ఆఫ్ వార్త - బిక్కనూర్

రాష్ట్ర స్థాయి మా రథా న్‌లో సిద్దిపేట జిల్లా కేంద్రంలో ఆదివారం నిర్వహించిన ఐదు కిలోమీటర్ల పరుగు పందెంలో రవళి, నిహారిక తొలి రెండు స్థానాల్లో నిలిచి ప్రోత్సాహక బహుమతులతో పాటు నగదును గెలుచుకున్నారు. ఈ సందర్భంగా కోచ్ భారత్ మాట్లాడుతూ రాష్ట్రస్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థినులు భవిష్యత్తులో అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు.

## ఊర పండుగ సందర్భంగా బోనమెత్తిన (పీ.ఎస్.ఆర్), (కే.బి.ఆర్.)..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ

బాన్సువాడ నియోజకవర్గం రుద్రూరు మండల కేంద్రం, బాన్సువాడ పట్టణంలోని ప్రెస్ కాలనీ, గౌడ సంఘం, బోయ సంఘాల ఆద్వర్యంలో ఆదివారం జరిగిన బోనాల పండుగలలో పాల్గొన్న మాజీ శాసన సభాపతి, మాజీ మంత్రి, బాన్సువాడ నియోజకవర్గ శాసనసభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి ,రాష్ట్ర ఆగ్రోస్ చైర్మన్ కాసుల బాలరాజు .రుద్రూరు మండల కేంద్రంలో జరుగుతున్న బోనాల ఉత్సవాలలో పాల్గొనడానికి బాన్సువాడ పట్టణంలోని తన నివాసం నుండి అనుచరులతో కలిసి భారీ కార్ల ర్యాలీతో వెళ్ళిన పోచారం శ్రీనివాసరెడ్డి . ఘనంగా స్వాగతం పలికిన రుద్రూరు గ్రామస్థులు.ఈ బోనాల ఉత్సవాలలో పెద్ద ఎత్తున పాల్గొన్న స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, భక్తులు.

## ఘనంగా గౌడ సంఘం బోనాల పండుగ....

### బోనం ఎత్తిన మాజీ స్పీకర్ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి, ఆగ్రో ఇండస్ట్రీ చైర్మన్ కాసుల బాలరాజు...

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడలో గౌడ్ సంఘ ఆద్వర్యం ఘనంగా ఎల్లమ్మ బోనాల పండుగ నిర్వ హించారు. మహిళలు బోనాలు ఎత్తుకొని పాత బాన్సువాడ నుండి కోటగల్లి ఎల్లమ్మ గుడి వరకు సాగింది. అంబేద్కర్ చౌరస్తా వద్ద పోచారం శ్రీనివాస్ రెడ్డి,ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ ఛైర్మెన్ కాసుల బాలరాజు ఈ కార్యక్రమంలో పాల్గొని బోనం ఎత్తుకున్నారు. అనంతరం ఎల్లమ్మ తల్లికి మహిళలతో కలసి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో గౌడసంఘసభ్యులు జీడిపల్లి నర్సగౌడ్, యాదగిరి గౌడ్, మెరుపుల శ్రీనివాస్, రాజా గౌడ్, వేణు గౌడ్, బలరాం గౌడ్,ప్రవీణ్ గౌడ్, నరేష్ గౌడ్, సతీష్ గౌడ్, రాజా గౌడ్, వేంకగౌడ్ ,మహిళలు, భారీ సంఖ్యలో తదితరులు, పాల్గొన్నారు.

## కన్న కొడుకే కాలయముడై.. కన్నతల్లిని కడతేర్చాడు..

టైమ్స్ఆఫ్ వార్త-వరంగల్ ఉమ్మడి జిల్లా:

కన్న కొడుకే కాలయముడై కన్నతల్లిని కడతేర్చిన సంఘటన జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలం కొర్కిశాల గ్రామంలో చోటుచేసుకుంది. ఎస్సై బి.అశోక్, గ్రామస్తుల కథనం ప్రకారం.... మండలంలోని కొర్కిశాల గ్రామానికి చెందిన అప్పం సమ్మక్క (59) రాజా ఐలయ్య దంపతులకు ముగ్గురు కుమారుల సంతానం. తల్లిదండ్రులు ముగ్గురు కుమారులకు వివాహం జరిపించారు. మృతురాలి భర్త రాజా ఐలయ్య 6 నెలల క్రితం మరణించాడు. కాగా పెద్ద కుమారుడైన రాజ్ కుమార్ (37)కు గత 6 సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. 6 నెలలకే కుటుంబ కలహాలతో రాజ్ కుమార్ భార్యతో విడాకులు తీసుకున్నాడు. అప్పటినుండి తన తల్లితోనే ఉంటూ...తన తల్లిదండ్రుల నుంచి వచ్చిన వ్యవసాయ భూమిని సాగు చేసుకుంటూ జీవనాన్ని గడుపుతున్నాడు. అయితే గత కొంతకాలంగా రాజకుమార్ సరిగా పనిచేయ కుండా జులాయిగా తిరుగుతున్న క్రమంలో మృతురాలు సరిగా



అన్నం వండని కారణంగా నిందితుడు రాజకుమార్ తల్లినీ ఇష్టం వచ్చినట్లు చేతితో, కర్రలతో ఏది దొరికితే దాంతో ఇష్టం వచ్చినట్లు కొట్టేవాడు. ఈ చిత్రహింసలను భరించలేని మృతురాలు చుట్టుప్రక్కల వారి ఇండ్లలో తలదాచుకునేది. అదేవిధంగా ఈనెల 26న సాయంత్రం సమయంలో మృతురాలు తన ఇంటి ముందు ఉన్న బల్ల మీద పడుకొని ఉండగా, అన్నం పెట్టలేదని రోకల్ బండతో మృతురాలి తలమీద గట్టిగా కొట్టడంతో తలకు బలమైన దెబ్బలు తగిలాయి. చుట్టు ప్రక్కల వారు గమనించి 108 కు ఫోన్ చేయగా, చికిత్స నిమిత్తం ఆమెను వరంగల్ లోని ఎంజీఎంకు తరలించగా, వైద్యం చేస్తున్న క్రమంలో పరిస్థితి విషమించడంతో కుటుంబ సభ్యులు హైదరాబాదులోని నిమ్స్ ఆస్పత్రికి తీసుకెళ్లారు. చికిత్స పొందుతున్న అప్పం సమ్మక్క ఈనెల 27న రాత్రి మరణించినట్లు వైద్యులు నిర్ధారించారని తెలిపారు. మృతురాలి రెండవ కుమారుడు అప్పం అశోక్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై బి.అశోక్ తెలిపారు.

## బీసీ రిజర్వేషన్ పెంచిన తరువాత, స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలి

### బీజేపీ మండల అధ్యక్షులు

టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్

బీసి రిజర్వేషన్ పెంచిన తరువాత, స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని, మాక్లూర్ మండల బీజేపీ అధ్యక్షులు రామావత్ సురేష్ నాయక్ అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం,కామారెడ్డి బీసీ డిక్లరేషన్ లో భాగంగా, 23% నుండి 43% పెంచుతామని ప్రకటించిందని, ఎన్నికలలో గెలిసి, అధికారం లోని వచ్చితరువాత,6 నెలల్లోపె కులగనన చేపట్టి, బీసీ కమిషన్ నివేదిక ఆదారంగా బీసీ లకు



రిజర్వేషన్ పెంచుతామన్నారు.అదేవిధంగా స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీ ఉపవర్గీకరణ చేస్తామని, ఊసెత్తడం లేదని, సురేష్ నాయక్ అన్నారు. ఈ రిజర్వేషన్ పెంచడము ద్వారా, గ్రామ పంచాయతీలలో, మున్సిపాలిటీలలో, కొత్తగా 23973 మంది బీసీలకు రాజకీయ ప్రాతినిద్యం లభిస్తుందని అన్నారు.కనుక మునుపటి రిజర్వేషన్ ప్రకారం ఎన్నికలు నిర్వహిస్తే, బీసీలకు ఇచ్చినహామీ నెరవేరదని, ప్రభుత్వం ఇచ్చిన మాటప్రకారం, రిజర్వేషన్స్ పెంచాలని, ప్రభుత్వం ఏర్పడి 8 నెలలు గడుస్తున్నా, రిజర్వేషన్ పెంచడములో తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం, నిర్లక్ష్యం వహిస్తున్నదని అన్నారు.

TIMES OF VARTHA (29-07-24]MM_times of varha main (13-2).qxd 7/29/2024 6:46 AM Page 7



# వేలాడుతున్న కరెంటు తీగలు

## ఫిర్యాదు చేసినా పట్టించుకోని విద్యుత్ అధికారులు

## ఆందోళనలో ప్రజలు

**టైమ్స్ఆఫ్ వార్త–ఉమ్మడి వరంగల్ జిల్లా:**



గత కొన్ని సంవత్సరాల నుంచి ఈ సమస్యపై ఫిర్యాదు దరఖాస్తులు ఇచ్చిన జఫర్గడ్ మండల విద్యుత్ ఏఈ అధికారి పట్టించుకోవడం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. జనగామ జిల్లా జాఫర్గడ్ మండలం తిమ్మాపూర్ గ్రామంలోని పులి సమ్మయ్య ఇంటిముందు గత కొన్ని సంవత్సరాల నుండి కరెంటు లైన్ తీగలు వేలాడుతూ ఉన్నాయి అని జఫర్గడ్ మండల్ విద్యుత్ శాఖ అధికారికి ఎన్నిసార్లు ఫిర్యాదు దరఖాస్తు చేసినను పట్టించుకోవడం లేదని పులి సమ్మయ్య ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ఇంటిముందు విద్యుత్ తీగలు వేలాడుతూ ఉండడంతో ఎవరిపైనను పడి తగిలితే ప్రాణనష్టం జరిగే ప్రమాదముందని, పలు సందర్భాల్లో ఉన్నత అధికారులకు దరఖాస్తులు ఇవ్వడం జరిగిందన్నారు. ఇప్పటి వరకు ఈ లైను తీగలను తొలగించలేదన్నారు. కావున వీలైనంత తొందరలో ఈ కరెంట్ లైన్ తీసివేయాలని, అధికారులను కోరారు.

# కీర్తిశేషులు తుమ్మల నరసయ్య కాంస్య విగ్రహాన్ని ఘనంగా శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే కుంభం

**టైమ్స్ ఆఫ్ వార్త – వలిగొండ**



యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని నర్సాయిగూడెం మరియు ఆరూరు గ్రామలో కీర్తిశేషులు మాజీ ఎంపీపీ తుమ్మల నరసయ్య కంస్య విగ్రహ ప్రతిష్టాపన ప్రారంభోత్సవానికి భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి హాజరై ఘనంగా ప్రారంభోత్సవం నిర్వహించినారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ గత 40 సంవత్సరాల నుండి తుమ్మల నరసయ్య కుటుంబం కాంగ్రెస్కి అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించిన కుటుంబము అంటే అది తుమ్మల నరసయ్య కుటుంబం మాత్రమే ఆయన సేవలు పార్టీకే కాకుండా గ్రామంలోని ప్రజలకు అందరికీ అందుబాటులో ఉండే విధంగా వారు సమయం కేటాయించే వారని ఆయన సేవలను కొనియాడుతూ మాట్లాడినారు. తదనంతరం ఆరూరు ఫంక్షన్ హాల్ లో అక్కడికి వచ్చిన అభిమానులకు గ్రామ ప్రజలకు భోజనం ఏర్పాటు తుమ్మల నరసయ్య సేవ సమితి వారి కుటుంబ సభ్యులు ఏర్పాటు చేసినారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నూతి రమేష్ రాజు మాజీ ఎంపీపీ చిట్టేడి జనార్దన్ రెడ్డి.రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యులు చిట్టేడి నరసింహారెడ్డి విన్సెంట్ సృజన మేడం.తుమ్మల నరసయ్య కుటుంబ. మరియు ఆరూరు మండల నాయకులు జిల్లా నాయకులు బండారు నరసింహారెడ్డి.ఆవుల స్వామి కసిరి బోయిన లింగయ్య బండారు నరసింహారెడ్డి సభ అధ్యక్షతన ఈ కార్యక్రమం ఘనంగా నిర్వహించినారు.

# రైతాంగానికి కాళేశ్వరం జలాలు అందించాలి

**టైమ్స్ ఆఫ్ వార్త – తిరుమలగిరి**



తెలంగాణ రాష్ట్రంలో ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం తుంగతుర్తి నియోజకవర్గ రైతులకు శ్రీ రామ్ సాగర్ జలాలను అందించి ఆదుకోవాలని బిఆర్ఎస్ తిరుమలగిరి మండల నాయకులు జెరిపోతుల శ్రీకాంత్ కోరారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ లక్ష కోట్లు పెట్టి కట్టిన కాలేశ్వరం వేస్ట్ అన్నారు. ఇప్పుడు నిండుకుండలా కళకళలా డుతున్న కాలేశ్వరం ప్రాజెక్టు నీరును రాష్ట్రంలో సాగు తాగునీరుకి అందించాలని ముఖ్యంగా తెలంగాణ రైతాంగా నికి కాలేశ్వరం జలాలు అందజేయాలని కోరారు.మన రాష్ట్రంలో రైతాంగానికి ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు.

# సమిష్టిగా పని చేస్తే సమస్యలు పరిష్కారం

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి నాగరాజు

**టైమ్స్ ఆఫ్ వార్త – మోతె**






కోదాడ మోతె ఆదివారం సమిష్టిగా పని చేస్తే సమస్యలు పరిష్కారం అవుతాయని, మండల వైద్యాధి కారి నాగరాజు అన్నారు. జూన్ నెల మొదలు కొని సెప్టెంబర్ నెల వరకు వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని. పంచాయితీ అధికారులు వైద్య సిబ్బంది. సహకారంతో గ్రామాలలో ఎప్పటి కప్పుడు పరిసరాల. పరిశుభ్రత పాటించి వ్యక్తిగత పరిశుభ్రత ను. పాటించాలని, సూచించారు ఏ గ్రామంలో అపరిశుభ్రతకు నిలయాలుగా ఉంటే ఆ గ్రామం లో రోగాలకు కొదువ ఉండదని తెలిపారు. మురుగు నీటి నిల్వలతో కీటకాలు ద్వారా పగటి పూట కుట్టే దోమల తో క్యలెక్స్ దోమలు కుట్టడం. వల్ల మలేరియా డెంగ్యూ చికెన్ గున్యా వంటి జబ్బుల బారిన పడే ప్రమాదం పొంచి ఉందని . దోమలు వృద్ధి చెందకుండా ఉండటం ద్వారా సీజనల్ వ్యాదులు దరి చేరవు. కలుషిత నీరు ఆహారం తీసుకోవడం వలన టైఫాయిడ్ విరోచనాలు వంటివి వస్తాయని ఈ సీజన్ లో ఎప్పటికప్పుడు వండిన ఆహారం తీసుకోవాలి. ప్రతి ఆహార పదార్థాల పై మూతలు తప్పకుండా వేసుకోవాలి భోజనం చేసి ముందు తప్పకుండా చేతులు శుభ్రపరుచుకోవాలి జాగ్రత్తలు పాటిస్తే ఎలాంటి రోగాల దరి చేరవు.

**ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాదికారి నాగరాజు వివరణ**

ఈ సీజన్ లో రోగాల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ప్రతి ఒక్కరు తమ వ్యక్తి గత పరిశుభ్రత తోపాటు పరిసరాల పరిశుభ్రత పాటించి, వీధులలో మురుగు నీటి నిల్వల లేకుండా చూడాలని మురుగు నీటిలో దోమలు వృద్ధి చెందకుండా వాటర్ బాల్స్ వేసి దోమలను నియంత్రణ చేయాలని సూచించారు.ప్రతి శుక్రవారం మురుగు నీటి నీ లేకుండా తొలగించాలని ఇంటి చుట్టూ పిచ్చి మొక్కలు లేకుండా తొలగించాలని తెలిపారు.

# ఎం.ఆర్.సి.బి. సేవలకు అవార్డు ప్రదానం

## ప్రముఖ వ్యాపారవేత్త

## డా.తక్కల్లపల్లి సత్యనారాయణ రావుకు సౌత్ ఇండియా ఎలైట్ బ్రాండ్స్ అవార్డ్స్

**టైమ్స్ఆఫ్ వార్త–హైదారాబాద్:**






గత 30 సంవత్సరాలుగా ఎం.ఆర్.సి.బి. వాణిజ్య సముదాయాల ద్వారా నాణ్యమైన వంటకాలను హైదారాబాద్ మహానగరంలో వివిధ బ్రాంచిల ద్వారా అందిస్తూ... నగర ప్రజల మన్ననలను ప్రముఖ వ్యాపార వేత్త డా.తక్కలపెల్లి సత్యనారాయణ రావు పొందారు. వ్యాపారవేత్తగా అభివృద్ధి చెందుతూ ఎన్నో సామాజిక కార్యక్రమాలు చేస్తున్నారు. అనాథ శరణాలయం, వృద్ధాశ్రమాలకు తన వంతు సహాయం అందిస్తున్నారు. ఆయన సేవలను గుర్తించి సౌత్ ఇండియా ఎలైట్ బ్రాండ్స్ అవార్డ్స్ సంస్థ వారు అవార్డు ప్రదానం చేసి, సత్యనారాయణను ఘనంగా సత్కరించారు. ఈ అవార్డును ప్రముఖ బీజేపీ నాయకురాలు మాధవీలత చేతుల మీదగా ఈ అవార్డును బహుకరించడం ఆనందంగా ఉందని ఆయన అన్నారు.

# మాట నిలుపుకున్న సీఎం రేవంత్ రెడ్డి

**టైమ్స్ ఆఫ్ వార్త – తిరుమలగిరి**



రాష్ట్రంలో ప్రస్తుత కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన ప్రకారం తమ మాటను నిలుపుకున్నారని కాంగ్రెస్ పార్టీ సూర్యాపేట జిల్లా ఉపాధ్యక్షులు మూల రవీందర్ రెడ్డి అన్నారు ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గత ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలను సోనియాగాంధీ రాహుల్ గాంధీ ఆదేశానుసారం అధికారం లోకి వచ్చిన వంద రోజుల్లోనే అమలు చేశారని ఆయన అన్నారు ,దేశంలో ఏ ప్రభుత్వం కూడా అనతి కాలంలోనే ఇచ్చిన హామీలను అమలు చేయలేరని అన్నారు కానీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అప్పుల ఊబిలో కూరుకుపోయిన రాష్ట్రాన్ని అన్ని రంగాలలో ముందు నిలిపేందుకు ఎంతో కృషి చేస్తున్నారని అన్నారు ఇప్పటికే రైతులకు రెండు లక్షల రుణ మాఫీ అమలు చేస్తున్నారని ఆయన అన్నారు ఆగస్టు వరకు రెండు లక్షల రూపాయలు మాఫీ చేయడం ఖాయమని అని అన్నారు గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం రైతాంగాన్ని పట్టించుకో లేదని రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టేసారని అన్నారు, ఇప్పటికే రాష్ట్రంలో మహిళలకు ఫ్రీ బస్సు,సబ్సిడీ గ్యాస్ 200 యూనిట్ల ఉచిత విద్యుత్ లాంటి పథకాలు అమలవుతున్నాయని ఆయన చెప్పారు.

# బోనమెత్తిన భాగ్యనగరం..

(మొదటి పేజీ తరువాయి)..

హరియాణా గవర్నర్ బండారు దత్తాత్రేయ, కేంద్ర హెూంశాఖ మంత్రి బండి సంజయ్, రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ లాల్దర్వాజ మహంకాళి అమ్మవారిని దర్శించుకున్నారు. చార్మినార్ శ్రీభాగ్యలక్ష్మి అమ్మవారిని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి దర్శించుకుని పట్టు వస్త్రాలు సమర్పించారు. అమీర్పేటలోని కనకదుర్గ అమ్మవారిని కేంద్ర మంత్రి కిషన్రెడ్డి దర్శించుకున్నారు. లోయర్ట్యాంక్ బండ్ శ్రీకనకాల కట్టమైసమ్మ దేవాలయంలో మంత్రి శ్రీధర్బాబు పూజలు చేశారు. మంత్రి జూపల్లి కృష్ణారావు మీర్ ఆలం మండి మహా కాళేశ్వర ఆలయంలో అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. కాగా, గవర్నర్ సీపీ రాధాకృష్ణన్ రాష్ట్ర ప్రజలకు బోనాల పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

# ఏటా 6.50లక్షల ఎకరాల కొత్త ఆయకట్టు

(మొదటి పేజీ తరువాయి)..



ప్రధాన్యత ప్రాజెక్టులకు నిధులు కొరత రానీయం అని వెల్లడించారు. పనులు వేగవంతం చేయాలని మంత్రి ఉత్తమ్ కుమార్రెడ్డి అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి ప్రశాంత్పాటిల్ , ఈఎన్సీ అనిల్ కుమార్ పాల్గొన్నారు.

# అసెంబ్లీ సాక్షిగా సిఎం అబద్దాలు

(మొదటి పేజీ తరువాయి)..

కెసిఆర్ పదేళ్లు తెలంగాణ ప్రజలను కడుపులో పెట్టుకుని చూసుకున్నారని, రేవంత్ రెడ్డి లాంటి నీచమైన సిఎం దేశంలో మరెవ్వరూ లేరని అన్నారు. రేవంత్ అసెంబ్లీలో మందబలంతో ఏమార్చగలడేమో గానీ ప్రజల నుంచి తప్పించుకోలేరని అన్నారు. కేంద్రం రాష్ట్రాల మధ్య జరిగే ఉత్తర ప్రత్యుత్తరాలు ఎవరూ దాచిపెట్టలేరని చెప్పారు. అసెంబ్లీలో తప్పించుకున్నావ్ ..బహిరంగ చర్చకు వస్తావా రేవంత్ అంటూ జగదీశ్రెడ్డి సవాల్ విసిరారు.



యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని స్వర్ణగిరికొండల పై వెలసిన కలియుగ దైవం శ్రీశ్రీశ్రీ వెంకటేశ్వర స్వామిని తెలంగాణ రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి సతి సమేతంగా దర్శించుకుని ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు.

**టైమ్స్ ఆఫ్ వార్త – యాదాద్రి**



యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని శ్రీ శ్రీ శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో తెలంగాణ రాష్ట్ర ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్ సజ్జనార్ సతీ సమేతంగా సందర్శించి ప్రత్యేక పూజలు ఆదివారం నిర్వహించారు. ప్రధానార్చకులు దేవుడి గర్భగుడిలో హారతి ఇచ్చి తీర్ధ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్తలు, ప్రధాన అర్చకులు ఆయనకు షాలువా కప్పి ఘనంగా సన్మానించారు. స్వామివారి మీ మేమంటో ను బహుకరించారు.

**టైమ్స్ ఆఫ్ వార్త – యాదాద్రి**



యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి గుడిలో ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించిన మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సతీమణి లక్ష్మి కుటుంబ సభ్యులతో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

**టైమ్స్ ఆఫ్ వార్త – యాదాద్రి**

# సిపిఐ మండల కౌన్సిల్ సమావేశం

## పాలకులు ప్రజాసమస్య విస్మరిస్తే ప్రజా ఉద్యమాలు అనివార్యం : సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్న చంద్రశేఖర్




**టైమ్స్ ఆఫ్ వార్త – తిరుమలగిరి**

ప్రజా భారత కమ్యూనిస్టు పార్టీ విస్తృత నిర్మాణ కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ దేశంలో, రాష్ట్రంలో అధికారంలో ఉన్న పాలకులు ప్రజా సమస్యలు పరిష్కారం చేయనంత కాలం ప్రజా ఉద్యమాలు అనివార్యమని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్న చంద్రశేఖర్ అన్నారు.ఆదివారం స్థానిక మల్లీశ్వరి థియేటర్లో తిరుమలగిరిలో మండల విస్తృత నిర్మాణ కౌన్సిల్ సమావేశంలో జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు తో కలిసి పాల్గొని మాట్లాడుతూ పేదలకు ఇచ్చే సంక్షేమ పథకాలు ఉచితంగా ఇస్తున్నట్లుగా ప్రభుత్వాలు గొప్పలు చెబుతున్నప్పటికీ పేదలు కట్టిన పన్నుల ద్వారా వచ్చిన డబ్బుతోనే అనే విషయాన్ని పాలకులు గుర్తించాలని,పేదలకు ఇచ్చే రేషన్ బియ్యం నాణ్యత లేనివి ఇవ్వటం వలన అవి తప్పుదోవ పడుతూ నిరుపయోగంగా ఉన్నందున,తక్షణం సన్న బియ్యం ఇవ్వాలని,ఉచిత విద్య, వైద్యం పేదలకు అందించి,నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు, ఉపాధి కల్పించి ప్రతి పేదవాడికి కూడు,గూడు అందిన రోజే జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని దానికోసం సమరశీల పోరాటాలు నిర్వహించి పార్టీని,ప్రజాసంఘాలను,పటిష్టపరిచి స్థానిక సంస్థలలో బలాన్ని పెంచుకోవాలని కార్యకర్తలను కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు ఎల్లెంలా యాదగిరి,కంబాల శ్రీనివాస్,దేవర మల్లేశ్వరి,మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు ఉత్పతల కోటమ్మ,తిరుమలగిరి మండలం కార్యదర్శి ఫయాజ్,ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి జంపాల మల్లయ్య,ఎండి ఇక్బాల్,శ్రీకాంత్,వెంకన్న, మల్లయ్య,సైదులు తదితరులు పాల్గొన్నారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948289066